Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక


ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 90 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 20 సెప్టెంబర్ 2025




# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం



- భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది
- డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి
- ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా
- నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా
- నదుల అనుసంధానానికి తాము సిద్ధంగా ఉన్నాం
- నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి: నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయీకి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడగొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.




2లో..

## ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం

మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క



2లో..

## అరచేతిలో వైకుంఠం చూపించి..

ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్

## ప్లాస్టిక్ నిషేధంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పిస్తాం



అమరావతి: రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం ఉందని.. క్షేత్రస్థాయిలో అది సరిగా అమలు జరగడం లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. "ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి చాలా నష్టం జరుగుతోంది. అసెంబ్లీలో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు జరగడం లేదు. ఫ్లెక్సీలను కూడా నిషేధించాలి. కానీ.. చాలా మంది ఉపాధి కోల్పోతారని ఆలోచిస్తున్నాం. బయోడీగ్రేడబుల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చ జరగాలి. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు.

## తొలి రోజు విచారణ నాలుగు గంటలే

- 50కి పైగా ప్రశ్నలు అడిగిన సిట్
- ఒక్కదానికీ సరైన సమాధానమివ్వని మిథున్‌రెడ్డి
- పీఎల్ఆర్ సంస్థ ఖాతాలోకి మద్యం ముడుపుల సొమ్ము జమకావడంపై ఆరా



అమరావతి: మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడైన వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి (ఏ-4) తొలిరోజు విచారణ 4 గంటల్లోనే ముగిసింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణ మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. మిథున్‌రెడ్డిని రెండు రోజుల కస్టడీకి తీసుకున్న సిట్ అధికారులు తొలిరోజైన శుక్రవారం 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానాలు చెప్పలేదని తెలిసింది. మిథున్‌రెడ్డి కుటుంబీకులకు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాల్లోకి మద్యం ముడుపుల సొమ్ము రూ.5కోట్లు జమకావడంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు సమాచారం. ఎవరి ఆదేశాలతో ముడుపుల వసూలు చేశారు? ఒక్కో మద్యం కేసుకు రూ.150-600 చొప్పున నెలకు రూ.50-60 కోట్ల మేర ముడుపులు వసూలుచేయాలని ఎవరి ఆదేశాల మేరకు మీరు నిర్ణయించారని సిట్ ప్రశ్నించగా, అసలు అలాంటి నిర్ణయాలేవీ తాను తీసుకోలేదని చెప్పినట్లు తెలిసింది. మద్యం ముడుపుల సొమ్ము నిర్ణయంలో మీదే కీలకపాత్రని సాక్షులు వాంగ్మూలాలిచ్చారని, ఆ నిర్ణయాలు జరిగిన తేదీల్లో మీరక్కడ ఉన్నట్లు సాంకేతిక ఆధారాలున్నాయంటూ వాటిని చూపించి ప్రశ్నించగా.. అవన్నీ మామూలు సమావేశాలేనని, వాటికి మద్యం వ్యవహారంతో సంబంధం లేదని మిథున్‌రెడ్డి సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

ఆటోమేటెడ్ విధానంలో ఉన్న మద్యం సరఫరా ఆర్డర్ల జారీ విధానాన్ని ఒత్తిడి చేసి మాన్యువల్ విధానానికి ఎందుకు మార్పించారని ప్రశ్నిస్తే.. తాను మద్యం విధానంలో తలదూర్చలేదని, మాన్యువల్ విధానంలోకి మార్చాలని ఎవరిపైనా ఒత్తిడి తేలేదని ఆయన అన్నట్లు తెలిసింది. ముడుపులిచ్చిన కంపెనీలకు అత్యధికంగా సరఫరా ఆర్డర్లు ఇవ్వడానికి మీ ఆదేశాలతోనే మాన్యువల్ విధానంలోకి మారినట్టు తేలిందని చెప్పగా.. మిథున్‌రెడ్డి మౌనం వహించినట్లు సమాచారం.

మీ కుటుంబ సంస్థైన పీఎల్ఆర్ ఖాతాలోకి మద్యం ముడుపుల సొమ్ము రూ.5 కోట్లు ఎందుకు జమైందన్న ప్రశ్నకు.. అది మద్యం సొమ్ము కాదని, లావాదేవీల్లో భాగంగా తీసుకున్న ఆ డబ్బు సంబంధిత సంస్థకు తిరిగి చెల్లించేశామని చెప్పినట్లు తెలిసింది.



## యూరియా కోసం బారులు.. రైతుల మధ్య తోపులాట

కారేపల్లి: ఖమ్మం జిల్లా కారేపల్లిలో యూరియా కోసం వేలసంఖ్యలో రైతులు బారులు తీరారు. ఐదు రోజులుగా యూరియా సరఫరా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. లారీ లోడు యూరియా వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా రైతులకు అధికారులు కూపన్లు ఇచ్చే ప్రక్రియ చేపట్టారు. దీంతో కారేపల్లి మండలంలోని 41 పంచాయతీల నుంచి 3వేలకు పైగా రైతులు కూపన్ల కోసం క్యూలైన్లలో నిలుచున్నారు. ఈ క్రమంలో పలుమార్లు తోపులాట చోటుచేసుకుంది. రైతులకు సర్దిచెప్పేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు.


# డీకే శివకుమార్‌కు మంత్రి లోకేష్ ఘాటు రిప్లై..

## ఒక్క ట్వీట్‌తో రచ్చ, రచ్చ.. 'బ్లాక్'మెయిల్ చుట్టూ రాజకీయం

**ఆంధ్రప్రదేశ్:** పెట్టుబడులు తీసుకొచ్చే పనిలో ఉన్న నారా లోకేష్ .. రెండు రోజుల క్రితమే లండన్ పర్యటనకు వెళ్లొచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఐటీ కంపెనీలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం బెంగళూరులో ఓ కంపెనీ సీఈవో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సమస్యను చెబుతూ ట్వీట్ చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ విశాఖపట్నం వచ్చేయమంటూ ఆఫర్ ఇచ్చారు. అయితే బెంగళూరులో 'బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ చేసిన ట్వీట్ ఇప్పుడు దుమారం రేపుతోంది. నారా లోకేష్ రిప్లై తర్వాత కర్ణాటక, ఏపీలో చర్చనీయాంశమైంది. బెంగళూరులో వర్షాలు, రోడ్ల వ్యవహారంపై జాతీయస్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ అంశంపై కర్ణాటక డిప్యూట సీఎం డీకే శివకుమార్ స్పందించగా.. మంత్రి నారా లోకేష్ మరోసారి చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది.

బెంగళూరు కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ చేసిన పోస్ట్‌పై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఇటువంటి బెదిరింపులకు, బ్లాక్‌మెయిల్‌లను పట్టించుకోదంటూ కామెంట్ చేశారు.





బెంగళూరులో ప్రపంచస్థాయి సంస్థలు ఉన్నాయని.. ఇప్పటికే తమ ప్రభుత్వం రూ.1100 కోట్లతో రోడ్డు మరమ్మతులు చేపట్టిందన్నారు. బెంగళూరులో గుంతలు పూడ్చటానికి, రోడ్ల మరమ్మతులు పూర్తి చేసేందుకు నవంబర్ వరకు డెడ్‌లైన్ విధించామన్నారు. అయితే డీకే శివకుమార్ వ్యాఖ్యల తర్వాత మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. 'మిగిలిన రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న తేడా ఇదే.. మా ప్రజల నిజమైన సమస్యల్ని బ్లాక్‌మెయిల్‌గా కొట్టిపారేయ లేము. మేము వాటిని మర్యాదపూర్వకంగా శ్రద్ధ చూపించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాము' అన్నారు. అయితే ట్వీట్‌లో లోకేష్ 'బ్లాక్‌మెయిల్' పదాన్ని హైలెట్ చేశారు. దీంతో డీకే శివకుమార్‌కు కౌంటర్ ఇచ్చారా అనే చర్చ జరుగుతోంది.

బెంగళూరు కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ తన ట్వీట్‌లో.. ' గతంలో ఇంటి నుంచి ఆఫీస్‌కు వెళ్లిరావడం సులభంగా ఉండేది.. ఇప్పుడు కఠినంగా ఉంది. మా కంపెనీ ఉద్యోగులు ఆఫీసుకు రావాలంటే గంటన్నర సమయం పడుతోంది. రోడ్లన్నీ గుంతలు, దుమ్ముతో ఉన్నాయి. గత ఐదేళ్లుగా ఎలాంటి మార్పు లేదు. మేము రీ లొకేట్ (ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని) అవ్వాలనుకుంటున్నాము' అన్నారు. ఈ ట్వీట్‌పై మంత్రి నారా లోకేష్ స్పందించారు. 'హాయ్ రాజేశ్.. నేను మీ కంపెనీని విశాఖపట్నానికి మార్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాను. విశాఖపట్నం భారత్‌లోని అత్యుత్తమ ఐదు పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఉంది. అక్కడ మౌలిక సదుపాయాలను మెరుగ్గా ఉన్నాయి.. విశాఖపట్నానికి మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా గుర్తింపు ఉంది. నాకు డీఎం పంపండి' అని ట్వీట్ చేశారు. మొత్తానికి ఈ ట్వీట్ వ్యవహారం రెండు రాష్ట్రాల మధ్య పెద్ద చర్చకు దారి తీస్తోంది.

## ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన



హైదరాబాద్: ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, ఉ౬బె-ఐషిక సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలను చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టు-కున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు- చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీ-శ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు- వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటుం-బం, సమాజం సంతోషంగా ఉంటుం-దని అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్లగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం ద్వారా హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీ-శ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.

# హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర

న్యూఢిల్లీ: దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చుర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ

విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల



### ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది.

# అరచేతిలో వైకుంఠం చూపించి..



హైదరాబాద్: అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పోడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిందని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

## సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

న్యూఢిల్లీ: స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళు_న్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది

ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. -టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు-రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు-చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్‌ఆర్‌ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను

హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు-చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు.


ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.మర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ-అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్య మంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్య మంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు : హరీశ్‌రావు

హైదరాబాద్: కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ - మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

**పండుగలకు వస్తే ప్రజలకు పాపమైంది: హరీశ్‌రావు**

పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకునేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీశ్‌రావు మండిపడ్డారు. దీనిలోభాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా



అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ..

ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి? అని హరీశ్‌రావు నిలదీశారు.

# దేశంలో నీటియాజామన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

న్యూఢిల్లీ: వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు

నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి

**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి**

**వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి**

**విద్యార్థి సంఘాల నాయకుల విద్యాసంస్థల్లోకి ప్రవేశించకుండా తీసుకువచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలి**



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19 శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలో వైస్సార్ సర్కిల్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విష్ణు, అబ్దుల్ ఖాదర్,మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్ లో కంప్లీట్ అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారు అని మండిపడ్డారు.. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులుగా దేశ రాష్ట్ర రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు విద్యాలయాలు ఉపయోగపడుతున్న సందర్భంలో విద్యార్థుల రాజకీయ వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థలో ప్రవేశ కుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని మండిపడ్డారు మీరు విద్యార్థులుగా ఉన్నప్పుడు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొనలేదా విద్యార్థులను కలపలేదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా విద్యార్థి సంఘాలను కలపలేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని,, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి,సమీర్,రవి,సురేష్, భాస్కర్, ఉదయ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

## టీటీడీకి మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనం విరాళం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 19.**



తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన శ్రీ ఎం.ఎస్.సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.14 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనాన్ని విరాళంగా అందించారు.దీంతో పాటు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ముందు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి వాహనం తాళాలు, డీడీని అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, డిఐ శ్రీ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 19.**



హైదరాబాద్ కు చెందిన శ్రీ ఆదిత్య పోలెపల్లి అనే భక్తుడు టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని(స్విమ్స్) పథకానికి రూ.10,11,116 విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## శ్రీ కలిగిరి వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 19.**



చిత్తూరు జిల్లా శ్రీ కలిగిరి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 23న సాయంత్రం 06.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 24వ తేదీ బుధవారం ఉదయం 10.15 గం.ల నుండి 11.15 గం.ల వరకు వృశ్చిక లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో ఉదయం 08.00 గం.ల నుండి 09.00 వరకు, రాత్రి 07.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు వాహన సేవలు జరుగనున్నాయి.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

తేదీ ఉదయం సాయంత్రం24.09.2025
శేష వాహనం25.09.2025 తిరుచ్చి ఉత్సవం హంస వాహనం26.09.205
సింహ వాహనం ముత్యపు పందిరి వాహనం27.09.2025 కల్పవృక్ష
వాహనం సర్వభూపాల వాహనం28.09.205 మోహినీ ఉత్సవం
గరుడ వాహనం29.09.2025. హనుమంత వాహనం గజ వాహనం 30.09.2025.
సూర్యప్రభ వాహనం చంద్రప్రభ వాహనం01.10. 2025 రథోత్సవం
అశ్వవాహనం02. 10. 2025. చక్రస్నానం ధ్వజావరోహణంసెప్టంబర్ 27వ తేదీ ఉదయం 11.00 గం.ల నుండి 01.00 గం.ల వరకు కల్యాణోత్సవం జరుగనుంది.ఈ సందర్భంగా ప్రతిరోజూ టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ , అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ఉపాధి హామీ శ్రామికులకు ఈకేవైసీ తప్పనిసరి: ఏపీఓ రామన్న



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 19**

ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్క ఉపాధి హామీ శ్రామికులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సి.బెళగల్ ఏపీఓ రామన్న అన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామ సచివాలయం నందు ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ మేటీలకు ఈకేవైసీ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్క ఉపాధి హామీ శ్రామికులు, ఆధార్ కార్డు, ముఖ ఆధారితఫోటో ఈకేవైసీ (ఫేషియల్ యాప్)ని, మీ గ్రామంలో ఉన్నటువంటి ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల దగ్గర చేయించుకోవాల్సిందిగా తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ముఖ ఆధారిత ఈ కేవైసీ కార్యక్రమాన్ని చేపట్టిందని, కావున ఈనెల 30 లోపు ప్రతి ఒక్క ఉపాధి హామీ శ్రామికులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కేవైసీ చేయించుకొని ఉపాధి హామీ శ్రామికుల జాబ్ కార్డు రద్దువుతుందని, అక్టోబర్ 1 నుండి ఉపాధి హామీ పథకంలో ముఖ ఆధారిత హాజరు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు ఈ కేవైసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ వర్ధరాజు, సీనియర్ మేటీలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలి

### ఆదోని జిల్లా ఆశయ సాధన కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నా.. నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19 శుక్రవారం ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి హనుమంతు . మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రతాప్ ,ఎమ్మిగనూరు ఎమ్మార్పీఎస్ నాయకులు పందికోన ఈరన్న వీరందరూ మాట్లాడుతూ.. విద్య ,వైద్యం ,ఉపాధి ,పశ్చిమ ప్రాంత సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలి.. దీనితో పాటు నిరుద్యోగ సమస్య పోవాలంటే పరిశ్రమలు రావాలి.. కాబట్టి ఆదోని జిల్లా ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ సంఘము నుండి ఆదోని జిల్లా ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా ఆశయ సమితి సభ్యులు ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్ , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దేవి శెట్టి ప్రకాష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు సాయిబాబా ,కోదండ, రమేష్, కామాలే గణేష్, నరసన్న వాల్మీకి గిడ్డయ్య ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధికార ప్రతిని బండారి హనుమంతు గారికి సన్మానించడం జరిగింది.

## మంత్రి చేసిన వాక్యాలు తగవు

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో డోను జడ్పిటిసి రాజ్ కుమార్,ప్యాపిలి,వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ వంశీ,లు మాట్లాడుతూ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత,చేసిన వాక్యాలను వారు ఖండించారు.గత ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి ఉంటే ఎక్కడ కనిపించడం లేదని మంత్రి చేసిన వాక్యాలను విడ్డూరమని అన్నారు.ఏర్పాటైన మెడికల్ కాలేజీ లను లేవు అనడం విజ్ఞప్తికి వదిలేస్తున్నామన్నారు.అలాగే మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం సరికాదని పేద బలహీన వర్గాల పిల్లలు చదువుకొని డాక్టర్స్ అవ్వాలని ఉద్దేశంతో మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, మెడికల్ కాలేజీలో నిర్మిస్తే వాటిని ప్రైవేటీకరణ చేయడం ఏమైనా చర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో గోరుమానుకొండ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు,వెంక రెడ్డి,మురళీధర్ రెడ్డి,డోన్ వైఎస్ఆర్సిపి నాయకులు బేతంచర్ల వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు ప్రైవేట్ పాఠశాలలకు ఆకస్మిత తనిఖీలు నిర్వహించిన డీఈవో




**నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూర్ సెప్టెంబర్ 19 శుక్రవారం పట్టణంలో ఉన్న నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు రవీంద్ర భారతి, ముబారక్, శ్రీరామ వంటి ప్రైవేటు పాఠశాలలపై జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) శ్యాముల్ పాల్ ఆకస్మిక విచారణ చేపట్టారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మొన్న కర్నూల్ లో కీర్తి స్కూల్లో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అదనపు తరగతి గదులకు పర్మిషన్ తీసుకోవాలని అలాగే సౌండ్ పొల్యూషన్ సర్టిఫికెట్ ఫైర్ సర్టిఫికెట్ మరియు మున్సిపల్ అనుమతులు కచ్చితంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులకు, వ్యాన్లకు, టాటా ఏసీలు, ఆటోలకు, ఆర్టిఏ డిపార్ట్మెంట్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఆదేశించారు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని వారు ఆదేశించారు అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి పట్టణంలోనే నవోదయ గురుకుల సైనిక్ కోచింగ్ సెంటర్లను సుమారు 20 మంది సిబ్బందితో ఆకస్మిక తనికి చేపట్టి విద్యార్థుల హాజరు విద్యార్థులు మౌలిక సదుపాయాలు గురించి విచారించి కోచింగ్ సెంటర్ల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఉదయ్ శేఖర్ ఖాజా కృష్ణ రఘు ఆఫ్రిది వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆర్యన్ చందు ప్రేమ్ కుమార్ వీరేష్ ప్రసాద్ మెహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 19**



ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గురువారం జరిగిన అధికారుల సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని సి.బెళగల్ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ సభ్యులు మండల పరిపాలన అధికారి శ్రీనివాసులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎన్నో సంక్షేమ పథకాలను పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది విజయవంతంగా పూర్తి చేస్తున్నామని, కేవలం ఒక్క ప్రభుత్వ శాఖ మాత్రమే పనిచేస్తుందని, మిగతా శాఖలు పనిచేయరు, వారికి ఏమి చేతకాదు అని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ అన్న మాటలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల వారికి తండ్రి స్థానంలో ఉంటూ, ఒక్క ప్రభుత్వ శాఖను మాత్రమే వెనక్కి వేసుకొని పక్షపాత ధోరణి అవలంబిస్తూ మిగిలిన కిందిస్థాయి ఉద్యోగులను, వారి యొక్క పని తక్కువ చేసి మాట్లాడడం సబబు కాదని వారు తెలిపారు. కావున ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ వారు తన వ్యాఖ్యలను వెనకు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని, లేనిపక్షంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది దీనిపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్రస్థాయిలో పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సునీల్ రాణి, వెంకటేశ్వర్లు, శ్యామలమ్మ, అభిషేక్,రాజేష్, అజార్ అహమ్మద్, సుంకన్న, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# స్వస్థనారీ శ్వాసక్తి పరిహార్ అభియాన్. గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు .ఆరోగ్య విస్తీర్ణం అధికారి ఆధ్వర్యంలో.

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది



. గోనెగండ్ల సెప్టెంబర్ 19 శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆరోగ్య ఉప కేంద్రం (నెంబర్ 1) లో శుక్రవారం మహిళలకు మరియు గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా. ఏ. హనుమంతు ఎంపీహెచ్వో మాట్లాడుతూ అసంక మిల్ వ్యాధుల కోసం మహిళలకు స్కానింగ్ రక్తపోటు మరియు. మధు మీహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయం క్యాన్సర్. ఇలాంటి లక్షణాలు రాకుండగా ముందు జాగ్రత్తగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన. స్వస్థనారి స్వశక్తి పరిహార్ అభియన్. ఆరోగ్యం కోసం చిన్న పిల్లలు మరియు బాలింతలు. వారానికి ఒక రోజు బీపీ షుగర్ వంటివి పరీక్షలు చేయించుకోవాలని తదుపరి వాటికి సంబంధించిన మందులు ఆడుకోవాలని. వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేబీ ఎమ్ రోల్ .హెచ్. పి సి హెచ్ ఓ. మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్య సూత్రాలను సక్రమంగా చూసుకోవాలని ఇంటి ఆవరణలో ఇంటిలో దోమలు. రాకుండకు చూసుకోవాలని మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ పొందాలంటే వర్షాకాలంలో జాగ్రత్తలు ఇంట్లో వేడి నీటిని మరిగించి చల్లారిన తర్వాత ఇంటి కుటుంబంలో వారందరూ తీసుకుంటే ఆరోగ్యవంతులుగా బలంగా ఉంటారని అలాగే ప్రతివారం వైద్య సలహాలను వైద్యులకు కలిసి సమాచారాన్ని ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చు. శిశువుకు తల్లిపాలు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్ శప్ప (ఎం పి హెచ్ ఎస్) బేబీ. రాజమ్మ ఏఎన్ఎం ఆశా వర్కర్లు మై మూన్ అమీనాభి . మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామాలు చేయండి!

## వైసిపి ఎమ్మెల్యేల తీరు పై మండిపడ్డ టిడిపి నేత కదిరికోట ఆదెన్న

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 19 శుక్రవారం ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పును గౌరవించి వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాలని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న కోరారు. 8 రోజులు జరిగే అసెంబ్లీ సమావేశాలకు వైసిపి ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంతో... శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలందరూ వెళ్లి తమ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి దీనిని సదా వకాశంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ స్థానాలకు గాను 11 అసెంబ్లీ స్థానాలలో మాత్రమే ప్రజలు మీ మీద నమ్మకంతో ఓట్లు వేసి ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే! అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని మండిపడ్డారు. అధికారం ఉంటేనే, ప్రతిపక్ష హోదా కల్పిస్తేనో అసెంబ్లీకి వెళ్తతా మన్న ధోరణిలో... మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, అలాంటప్పుడు రాజీనామాలు చేయాలన్నారు. లేనిపక్షంలో వైసిపి ఎమ్మెల్యేలు గన్ మెన్ లను ప్రభుత్వానికి సరెండర్ చేసి జీత భత్యాలను వెనక్కి ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ హిట్ కావడంతో... వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా "ఛలో మెడికల్ కాలేజీల" పేరిట ఆందోళన కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలో ప్రజల దృష్టిని మరల్చేందుకు వై.యస్. జగన్ "డైవర్ట్ పాలిటిక్స్" కు తెర లేపారని దుయ్యపడ్డారు. ప్రజా తీర్పును గౌరవించి అసెంబ్లీకి వెళ్లకపోతే 40 శాతం ఓట్లు పొందిన వైసిపి వారికి ఓట్లు వేసిన ప్రజల సమస్యలను గాలికి వదిలే సినట్లేనని, వీరు 11 మందే అయినప్పటికీ జగన్ పార్టీకి ఓటేసిన ఒక కోటి ముప్పై రెండు లక్షల ఎనబై నాలుగు వేల నూట ముప్పై నాలుగు (1,32,841,34) మంది ఓటర్లకు శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారనే విషయం మాజీ సీఎం జగన్ మరచి పోవడం చూస్తుంటే రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అయిందన్నారు.

శాసనమండలికి వచ్చి శాసనసభకు రాకపోవడం పట్ల వైసీపీ సభ్యుల తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరై ఆ సమయంలో ముగ్గురు ముఖ్య మంత్రులు అయిన వై.యస్. రాజశేఖర్ రెడ్డి, కోణిజేటి రోశయ్య,నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను ఎదుర్కొని ప్రజల పక్షాన ప్రజా గొంతుకను వినిపించిన నారా చంద్రబాబు నాయుడు ను చూసి వైసీపీ నేతలు నేర్చుకోవాలని తెలిపారు. అసెంబ్లీకి వెళ్లకపోవడం అంటే 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటేసిన ఒక కోటి 32 లక్షల మందికి పైగా ఓటర్లకు ద్రోహం చేసినవారిగా మిగిలిపోవడమేనని పేర్కొన్నారు. దీంతో వచ్చే 2029 ఎన్నికల్లో వైసిపి భూస్థాపితం కావడం ఖాయమని పేర్కొన్నారు.

# బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ : గోనెగండ్ల

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



గోనెగండ్ల సెప్టెంబర్ 19 శుక్రవారం మండలంలో దసరా పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ. బీవీ మోహన్ రెడ్డి గారి స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు గౌ, శ్రీ, డా ఎఎ బీవీ జయనాగేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. మొదటి బహుమతి ? 30,000, రెండవ బహుమతి ? 20,000. ఎంట్రీ ఫీ ? 1000. సెప్టెంబర్ 22వ తేదీ సాయంత్రం 4:00 pm లోపు టీం పేరు నమోదు చేసుకోవలసి ఉంటుంది. సంప్రదించవలసిన నంబర్స్ : TNSF రమేష్ నాయుడు : 7013297759జిలాని భాష : 9347058991రాంపురం రఫీక్ : 8142384021రవి : 8519928161 వేదిక : ZPH స్కూల్, గోనెగండ్ల

# ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి

## రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి

## వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి

## విద్యార్థి సంఘాల నాయకుల విద్యాసంస్థల్లోకి ప్రవేశించకుండా తీసుకువచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలి

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది




. ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19 శుక్రవారం లిఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలో వైస్సార్ సర్కిల్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విష్ణు, అబ్దుల్ ఖాదర్,మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్ లో కంప్లీట్ అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారు అని మండిపడ్డారు.. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులుగా దేశ రాష్ట్ర రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు విద్యాలయాలు ఉపయోగపడుతున్న సందర్భంలో విద్యార్థుల రాజకీయ వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థలో ప్రవేశ కుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని మండిపడ్డారు మీరు విద్యార్థులుగా ఉన్నప్పుడు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొనలేదా విద్యార్థులను కలవలేదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా విద్యార్థి సంఘాలను కలవలేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని,, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి,సమీర్,రవి,సురేష్, భాస్కర్, ఉదయ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# జి ప్లస్ గృహాల్లో కరెంటు త్రాగనీరు సౌకర్యం కల్పించాలని సిపిఎం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19



శుక్రవారం ఉదయం జి ప్లస్ లో త్రాగనీటి కరెంటు ముళ్ళ కంపులు సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. సిపిఎం పట్టణ నాయకులు అబ్దుల్లా మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ జి ప్లస్ త్రీ గృహాలు నిర్మించారు. ఇప్పటికి వరకు సమస్యలు పరిష్కరించలేదు 12 సంవత్సరాల కావస్తున్న ప్రజలకు అందుబాటులో తీసుకురాకుండా ఎవరికి పనికి రాకుండా అట్లనే వదిలేశారు. ఉన్న కొంతమందికి ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించి %ూా-33,ూా%-34 బ్లాక్ లో గృహాలలోఉన్న ప్రజలకు కరెంటు త్రాగునీరు సమస్య పరిష్కరించాలి ముళ్ళు కంపులు తొలగించాలి కాలవలు ఏర్పాటు చేయాలి రాత్రిపూట వేళలో విషపూరితమైన పాములు తిరుగుతూన్నాయి ప్రజలు ప్రాణ భయంతో ఉన్నారు కావున %ూా-33, ూా%-34 బ్లాక్ లో ఉన్న ప్రజలు తిరపలమ్మ, ఈశ్వరి విజయలక్ష్మి, విజయ్, రోజు, రాజశేఖర్, సోమన్న, చంద్ర, చిట్టమ్మ, కుమారు, మాట్లాడుతూ అధికారులు నాయకులు వస్తున్నారు చూసి మాట్లాడి పోతున్నారు కానీ ఏ సమస్య కూడా పరిష్కరించలేకపోతున్నారు ఇప్పుడైనా మీ దారుణమైన సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నాం అన్నారు. సిపిఎం పట్టణ నాయకులు రమేష్ రాజు సురేష్ రవి వీరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# అర్బన్ హెల్త్ సెంటర్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

### కాలం చెల్లిన కరెంటు వైరింగ్, స్థానంలో నూతన కరెంటు వైరింగ్ చేపించాలి: సిపిఐ

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19 శుక్రవారం పట్టణంలోని సంజీవ్ నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ లో నిన్నటి రోజునా అగ్ని ప్రమాదానికి గురికాడంతో ఐదు లక్షల విలువైన మెడిసిన్ కాలి బూడిద అయిందని, తక్షణమే ఈ అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం రోజున సిపిఐ, ఏఐటియుసి బృందం అర్బన్ హాస్పిటల్ ను సందర్శించిన,జరిగిన ప్రమాదంపై డాక్టర్ తో మాట్లాడం జరిగిందని %ూ×ుఖజ,జూ×% నాయకులు తాలూకా అధ్యక్షుడు వీరేష్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవ్ నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనమని , ఆ భవనం ఇప్పటికే పైకప్పు స్థితిలా వ్యవస్థకు చేరి పెచ్చులు ఊడడం జరుగుతుందని, పైగా ఆ భవనానికి ఎలక్ట్రానిక్ వైర్లు మొత్తం కూడా పాడైపోయాయని దీనివల్ల విద్యుత్ షాక్ సర్క్యూట్ మంటలు చెలరేగి ఆస్పత్రిలోని పరికరాలు మందులు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి వారు తెలిపారు. పరిముఖ్యంగా మధ్యాహ్నం సమయం కావడంతో రోగులు లేకపోవడం వైద్యులు సిబ్బంది భోజనానికి వెళ్లడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అయితే ఆసుపత్రి గదిలోని స్టోర్ రూమ్ లో ఉన్న బ్యాండేజ్ దూది, మందులు, ఇతర సామాగ్రి మంటలకు వేగంగా అంటుకోవడంతో ఆసుపత్రిలో ఉన్న పరికరాలు, ఇతర వస్తువులు కాలి బూడిద అయ్యాయని వైద్యాధికారిని శారద జరిగిన సంఘటన నష్టం గురించి సిపిఐ నాయకులకు తెలియజేసింది. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే కాలం చెల్లిన విద్యుత్తు వైర్లను తొలగించి వాటి స్థానంలో నూతన టెక్నాలజీతో కూడుకున్న వైరింగ్ చేయించాలని అదేవిధంగా శిథిలా వ్యవస్థకు చేరిన పైకప్పు తొలగించి మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, మల్లికార్జున గౌడ్, సుంకన్న, నరసింహులు,రవి, నాగరాజు, విష్ణు, దస్తగిరి, ఆజ్ బాబా,పాల్గొన్నారు

# పేద ప్రజలకు అందే వైద్యం,పేద విద్యార్థులకు అందే విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19న శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు "చలో మెడికల్ కాలేజ్" ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని అడ్డుకోడానికి నిరసన కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు,రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి విజయ మనోహరి,మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీదేవి,ఆలూరు రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బుసినే చంద్రశేఖర్,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఆలూరు బుసినే చంద్రశేఖర్వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక .సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠగారు, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో చలో మెడికల్ కాలేజ్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

లిశ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిదే అని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా వైద్య విద్య, వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల వరకూ చేరేలా ఆయన నిర్ణయాత్మకంగా ముందడుగు వేశారని వివరించారు. లిఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకున్నాయని,మిగిలినవి కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని చెప్పారు. ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే, ఐదు .లినియోజకవర్గాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుంది. ఈ కాలేజీలు పేదల పిల్లలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతోనే ఏర్పాటయ్యాయి ఇలాంటి పేదల కోసం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రస్తుతకూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి "పశువుల దొడ్డి"లా మార్చిందని విమర్శించారు. ప్రజలకు లాభం చేకూర్చాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెట్టే ప్రయత్నం లిజరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రైవేటీకరణ జీవో పేదలకు విద్య, వైద్యం దూరం చేసే కుట్రేనని అన్నారు. వెంటనే ఆ జీవోను రద్దు చేసి, ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలని డిమాండ్ చేశారు."ప్రజల భవిష్యత్తును దోపిడీకి గురిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలతో కలిసి ప్రతిఘటిస్తాం. రేపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే, ఈ ప్రైవేటీకరణను రద్దు చేసి పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించేలా మేము ముందడుగు వేస్తాం" అని స్పష్టం చేశారు.

ఉత్తేజిత దినపత్రిక



# I&PR డైరెక్టర్‌గా ప్రఖర్‌జైన్..

రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్‌గా ఆర్‌టిజిఎస్ ప్రధాన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తోన్న ప్రఖర్‌జైన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈయన ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు. 2021 ఐఎఎస్ బ్యాచ్ అధికారి. అత్యంత జూనియర్ అధికారి అయిన తెలుగేతర అధికారికి సమాచారశాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం సమాచారశాఖ డైరెక్టర్‌గా ఉన్న హిమాన్షు శుక్లా నెల్లూరు కలెక్టర్‌గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో ప్రఖర్‌జైన్‌కు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. దీనితో పాటు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ టెలివిజన్ , థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకూ ఆయన సమాచారశాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం హిమాన్షు శుక్లా బదిలీ తరువాత నూతనంగా సమాచారశాఖ బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే దానిపై కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిపై వివిధ వర్గాల నుంచి సమాచారం తెప్పించుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో మరింతగా అధ్యయనం చేయడానికి వీలుగా ముందుగా ప్రఖర్‌జైన్‌కు బాధ్యతలు అప్పగించారని, తరువాత పూర్తి స్థాయి కమీషనర్‌ను నియమిస్తారనే ప్రచారం ఉంది. ఇప్పటికే సమాచారశాఖలో చాలా అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా అక్రిడిటేషన్ల వ్యవహారం ఇంత వరకూ తేలలేదు.

గత వైకాపా ప్రభుత్వం ఇచ్చిన అక్రిడిటేషన్లే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు గత ప్రభుత్వంలో సమాచారశాఖలో జరిగిన అవినీతిపై విచారణ ముందుకు సాగడం లేదు. అవినీతిపై విచారణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ శాఖపై పెద్దగా దృష్టిపెట్టడం లేదనే విమర్శలు జర్నలిస్టు వర్గాల నుంచి వస్తున్నాయి.

# ఎక్కడెక్కడ గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయంటే?



భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండగలు, శుభకార్యాలు, ఇతర వేడుకల సమయాల్లో గోల్డ్ ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బంగారం రేట్లు తనిష్క్, కల్యాణ్ జువెల్లర్స్, మలబార్ గోల్డ్, జోయాలుక్కాస్ ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం.

బంగారం రేట్లు కొండెక్కుతున్నా యి. ఇటీవలి కాలంలో వరుసగా భారీగా పెరిగి ఆల్ టైమ్ హైకి చేరిన సంగతి తెలిసిందే. గురువారం రోజు మరోసారి భారీగా పెరిగాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను జూన్ సమీక్షలో తగ్గించొచ్చని సంకేతాలు వచ్చాయి. ఈ కారణంతోనే బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచితే యూఎస్ డాలర్, బాండ్ ఈల్డ్స్ గిరాకీ పెరిగి బంగారానికి విలువ తగ్గుతుంటుంది. అప్పుడు రేట్లు పడిపోతుంటాయి. అదే ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించిన సమయంలో.. బంగారానికి విలువ పెరిగి రేట్లు కూడా పెరుగుతుంటాయి. ఇప్పుడు ఫెడ్ అంచనాల నేపథ్యంలోనే గోల్డ్ రేట్లు జీవన కాల గరిష్టాల్లో కదలాడుతున్నాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో బంగారం ధర గురువారం రోజు 10 గ్రాములకు రూ. 102,298కి చేరుకుంది.

మార్చి మొదటి వారంలోనే రూ. 2700 మేర పెరగడం గమనార్హం. దీంతో బంగారం కొనాలనుకునేవారికి షాక్ మీద షాక్ తగులుతుందని చెప్పొచ్చు.

బంగారంధరలు ఒక్కో చోటు ఒక్కోలా ఉంటాయని చెప్పొచ్చు. రాష్ట్రాన్ని బట్టి.. నగరాన్ని బట్టి.. క్యారెట్స్‌ను బట్టి.. ఇంకా షాపుల్ని బట్టి కూడా గోల్డ్ రేట్లలో వ్యత్యాసం ఉంటుందని చెప్పొచ్చు. దేశంలోని 4 ఫేమస్ జువెలరీ బ్రాండ్లలో పసిడి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

గోల్డ్ జువెలరీని షాపుల్లో 22 క్యారెట్లకు చెందినవాటినే విక్రయిస్తారన్న సంగతి తెలిసిందే. తనిష్క్ జువెల్లరీలో ప్రస్తుతం 22 క్యారెట్స్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 102,290 గా ఉంది. మలబార్ గోల్డ్‌లో బంగారం ధర 22 క్యారెట్లపై తులానికి రూ. 102,100 గా ఉంది.

జోయాలుక్కాస్, కల్యాణ్ జువెల్లర్స్‌లో కూడా పుత్తడి ధర రూ.102,100 వద్దే ఉంది. 24 క్యారెట్ల బంగారాన్ని ప్యూర్ గోల్డ్ అని పిలుస్తారు. ఇది బంగారు ఆభరణాలు తయారు చేసేందుకు వీల్లేకుండా ఉంటుంది. ఆభరణాలు తయారు చేసేందుకు 22 క్యారెట్స్ గోల్డ్ ఉపయోగిస్తుంటారు. దీనిలో 91.6 శాతం గోల్డ్ ఉంటుంది. జువెల్లర్స్‌లో 18 క్యారెట్స్, 14 క్యారెట్ల బంగారం కూడా కొనుగోలు చేయొచ్చు. ఈ ధర 22 క్యారెట్ల బంగారం ధర కంటే తక్కువగానే ఉంటుంది.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సాగే పోరాటం ఆగదు... దారా సుధీర్.



## చలో నంద్యాల మెడికల్ కళాశాల కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు.

## వైసిపి శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం.

**ఉత్తేజిత ప్రతినిధి..నందికొట్కూర్,సెప్టెంబర్ :19...**

.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటు పరం చేసేందుకై చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి యువజన విభాగం ఇచ్చిన పిలుపుమేరకు చలో నంద్యాల కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో వైసీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నందికొట్కూరు ఇంచార్జ్ డాక్టర్ దారా సుధీర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు కేంద్రంతో అనుమతితో పాటు నిధులను తీసుకువచ్చి రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం పి పి పి పద్ధతిలో పూర్తి చేస్తామని చెప్పడం హాస్యస్పదమని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి 10 వైద్య విద్యా కళాశాలలను ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణతో పాటు మౌలిక వసతుల కల్పన కోసం ఏర్పాట్లు చేయడం అప్పట్లో జరిగిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా వేయలేదని తప్పుడు ఆరోపణలు చేస్తూ బురదజల్లే విధంగా చేసే ప్రయత్నానికి తమ పార్టీ శ్రేణులు ఆయా కళాశాలలను సందర్శించి ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియజేసేందుకు చేపట్టిన చలో నంద్యాల మెడికల్ కాలేజ్ కార్యక్రమానికి నందికొట్కూరు నుండి అధిక సంఖ్యలో బయలుదేరి వెళుతుండగా స్థానిక పోలీసులు అనుమతి లేదని 30 సెక్షన్ నంద్యాలలో అమలులో ఉందని బయలుదేరేందుకు అనుమతి ఇవ్వమని తమను అడ్డుకోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా కర్నూలు పట్టణంలో వైయస్సార్సీపి యువజన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని కూటమి సర్కార్ చేపట్టిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించే పోరాటాలు ఆగవని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించే బృహత్తర పథకంతో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వం మెడికల్ కళాశాలలో వివిధ దశలలో ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు కేవలం పదివేల కోట్ల రూపాయలు మాత్రమే అవసరమని వాటిని ఖర్చు చేసే ఉద్దేశం లేక కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకై ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేటు పరం చేసేందుకు జరిగే ప్రయత్నాలను వైయస్సార్సీపి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జూపాడు బంగ్లా జడ్పిటిసి పోచా జగదీశ్వర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి,వైస్ చైర్మన్ రమేష్ నాయుడు,పీర్ సాహెబ్ పేట మాజీ మార్కెట్ సింగిల్ విండో చైర్మన్ నాగలూటీ తులసి రెడ్డి,సర్పంచ్ నాగార్జున రెడ్డి,యువజన విభాగం నాయకులు నాగ శేష శేనారెడ్డి, మాధురి,చింతా విజయ్,నందికొట్కూర్ పట్టణ కన్వీనర్ కిరాణం మన్సూర్,మైనార్టీ నాయకులు అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.



# 217 సార్లు కోవిడ్ టీకా వేయించుకున్న 62 ఏళ్ల వ్యక్తి...




నాలుగేళ్ల కిందట ప్రపంచంపై కరోనా మహమ్మారి దాడిచేసి లక్షల మంది ప్రాణాలను తీసింది. ఈ వైరస్ బారినపడి కోట్లాది మంది బాధితులయ్యారు. కోవిడ్-19ను అడ్డుకోడానికి యుద్ధ ప్రాతిపదికన అన్ని దేశాలు టీకాల కోసం ప్రయోగాలు మొదలుపెట్టాయి. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, వ్యాక్సిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాక్సిన్లు రావడంతో జనం కుదుటపడ్డారు. కానీ, వీటి వల్ల కూడా దుష్ప్రభావాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగింది. కానీ, దీనికి విరుద్ధంగా ఓ వ్యక్తి 200 డోస్‌లు తీసుకున్నాడు.ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేసిన కరోనా మహమ్మారిని నిలువరించే టీకా అందుబాటులోకి రాగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు డోస్‌లు వేసుకుని, తరువాత బూస్టర్ డోసుపై చాలా చర్చ జరిగింది. కానీ, అయితే జర్మనీకి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 2017సార్లు కోవిడ్-19 టీకా తీసుకున్నాడు. కేవలం 29 నెలల వ్యవధిలోనే ప్రయివేట్‌గా టీకా తీసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోనీ 62 ఏళ్ల అతడు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా తీసుకున్నాడా? అంటే అదీకాదు. వైద్య సలహాలకు విరుద్ధంగా ఇలా చేసినట్టు ఈ కేసు గురించి ది లాన్సెట్ ఇన్ఫెక్టిసియస్ డిసీజెస్ జర్నల్ ప్రచురించింది. ఆయన తీసుకున్న 217 డోసుల్లో 134 అధికారిక వర్గాల ద్వారా తీసుకున్నట్టు ధ్రువీకరించారు. మిగతా 83 మాత్రం ఆయన తనకు తానుగా తీసుకున్నాడు.

**కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణ మవుతా యి. వీటిలో టీకా తీసుకున్న ప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థ లు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్ వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీ స్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడి లో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.**

అయితే, ఆయనకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ ఎదురు కాలేదని ఎర్లాంజెన్-న్యూరెంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు చెప్పారు. 'ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్నాం' అని ఆ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కిలియన్ స్కోబర్ పేర్కొన్నారు. "మేం ఆయనను వివిధ పరీక్షల కోసం ఎర్లాంజెన్ యూనివర్సిటీకి రప్పించాం.. ఆయన కూడా ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో ఆసక్తి చూపారు. ఆయన నుంచి రక్తం, లాలాజాల నమూనాలను సేకరించాం" అని డాక్టర్ కిలియన్ స్కోబర్ తెలిపారు.

వీటితోపాటు గతంలో ఆయన నుంచి వైద్య పరీక్షల కోసం తీసుకున్న గడ్డకట్టిన రక్త నమూనాలను పరీక్షించారు. "అధ్యయనం సమయంలో మరోసారి ఆయన టీకా తీసుకున్నప్పుడు కూడా మేం రక్త నమూనాలను సేకరించాం" అని చెప్పారు. "టీకాలకు రోగనిరోధక వ్యవస్థ ఎలా ప్రతిస్పందిస్తోందనే విషయాన్ని నిర్ధరించడానికి ఈ నమూనాలను ఉపయోగిస్తాం' అని తెలిపారు. ఒక వ్యక్తికి 217 సార్లు టీకాలు ఇచ్చారనే విషయంపై మాగ్డెబర్గ్ నగర పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన 130 సార్లు టీకాలు ఇచ్చినట్టుగా ఆధారాలు సేకరించారు. అయితే దీనిపై ఇప్పటిదాకా నేరాభియోగాలు నమోదు చేయలేదు. కోవిడ్ టీకాలు ఇన్ఫెక్షన్లకు కారణం కావు. కానీ వ్యాధులతో ఎలా పోరాడాలో శరీరానికి నేర్పుతాయి.

అయినప్పటికీ, 'హైపర్ వాక్సినేషన్' నియమావళికి నేరుగా ఆపాదించవచ్చా? అనేది అస్పష్టంగా ఉందని పరిశోధకులు హెచ్చరించారు. అల్బర్ట్ ఐన్‌స్టీన్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమిలీ హ్యాపీ మిల్లర్ మాట్లాడుతూ.. 'సరైన మార్గదర్శకాలను అనుసరించకుండా ఓ వ్యక్తి వందల సంఖ్యలో కోవిడ్ టీకాలు తీసుకోవడం అనేది చాలా అసాధారణ సంఘటన.. టీకా మొదటి మూడు డోస్‌లతో రక్షించిడం వల్ల బహుశా అతడు కోవిడ్ బారినపడకపోవచ్చు. అతని ప్రవర్తన గురించి కూడా మాకు ఏమీ తెలియదు.' అని అన్నారు. ఎంఆర్ఎన్ఏ టీకాలు శరీర కణాలకు వైరస్‌కు సంబంధించిన జెనెటిక్ కోడ్‌ను చూపేలా పనిచేస్తాయి. దీన్ని రోగనిరోధక వ్యవస్థ గుర్తించి కోవిడ్ మీద పోరాటం చేయడం ఎలాగో తెలుసుకుంటుంది. కానీ, పదేపదే టీకాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక వ్యవస్థలోని కొన్ని కణాలు క్రియాశీలతను కోల్పోతాయి. అయితే, ఆశ్చర్యకరంగా ఈ జర్మనీ వ్యక్తిలో అలాంటి లక్షణాలేవీ కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. దీంతోపాటు ఎప్పుడూ కరోనా బారినపడిన లక్షణాలను కూడా గుర్తించలేదు.రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాము ఈ 'హైపర్ వ్యాక్సినేషన్' విధానాన్ని ఆమోదించబోమని పరిశోధకులు తెలిపారు. అయితే జర్మనీ వ్యక్తిపై జరిపిన అధ్యయనం ద్వారా ఎలాంటి తుది నిర్ణయానికీ రాలేకపోయారు గానీ, కొన్ని సూచనలు చేయగలిగారు. "తాజా పరిశోధనల ద్వారా సాధారణ టీకాలతో పాటు మూడు డోసుల వ్యాక్సినేషన్ అనేది ఆమోదనీయమైన విధానమే' అని యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కోవిడ్ టీకాలు సాధారణంగా సమయానుకూలంగా ఇస్తారు. కానీ రోగనిరోధక వ్యవస్థ అతి బలహీనంగా ఉన్న కొంత మందికి ఇతర సమయాల్లో అవసరాన్ని బట్టి అదనపు డోసులు ఇవ్వాల్సి రావచ్చు. ఇలాంటి వారిని జాతీయ ఆరోగ్య సంస్థే సంప్రదించి, అర్హులను గుర్తిస్తుంది.కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణమవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్‌వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.

# మహిళ ఆరోగ్యంతోనే శక్తివంతమైన కుటుంబం

**స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ 2025 సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 19:**



స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ 2025 సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఆరోగ్య శిబిరం మన నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతుంది. ఈ ఆరోగ్య శిబిరంలో ముఖ్యంగా మహిళలకు పిల్లలకు సేవలు అందిస్తున్నారు. ఎటువంటి సేవలు అంటే మహిళలకు ముఖ్యంగా రొమ్ము క్యాన్సరు, సర్వైకల్ క్యాన్సరు మరియు ఆంటీనేటల్ చెకప్ అనీమియా పరీక్షలు, టీబీ పరీక్షలు చిన్నపిల్లలకు పోషకాహార లోపము, వాక్సినేషన్ ఇంకా టిబి పరీక్షలు మొదలగు టెస్టులు చేస్తున్నారు. స్పెషలిస్ట్ వైద్యులచే ఎముకల డాక్టర్, రేడియాలజిస్ట్ డాక్టర్ కూడా ఈ శిబిరం నందు మనకు అందుబాటులో ఉంటారు.నందికొట్కూర్ లో ఆరోగ్య శిబిరం సెప్టెంబర్ 23 వ తారీఖున జరుగు ను కావున నందికొట్కూరు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మీడియా ద్వారా నందికొట్కూరు పట్టణ మరియు గ్రామాల ప్రజలను కోరారు.

# 2035 నాటికి జాబిల్లిపై అణు విద్యుత్ కేంద్రం..

అంతరిక్ష రంగంలో అగ్రదేశాల మధ్య పోటీ తీవ్రతరం అవుతోంది. అయితే, ఇది ఎటువంటి అనర్ధాలకు దారితీ స్తుందోనని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై ఏకంగా అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి రష్యా, చైనాలు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రాజెక్టు ఇప్పటికే పట్టాలెక్కినట్టు ప్రకటన చేశాయి. ఇదే నిజమైతే చంద్రుడిపై 2035 నాటికి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సిద్ధమవుతుంది. గతేడాది రష్యా చేపట్టిన లూనా-25 మిషన్ విఫలమైన విషయం తెలిసిందే. చంద్రునిపై అన్వేషణలో మరో కీలక ముంద డుగు పడింది. మనిషి శాశ్వత నివాస కలను వీలైనంత త్వరగా సాకారం చేయాలని రష్యా, చైనాలు భావిస్తున్నాయి. అందుకు అవసరమైన విద్యుత్ తయారీని సోలార్ ప్యానళ్లు తీర్చలేకపోవచ్చనే ఉద్దేశంతో ఏకంగా అణు విద్యుత్కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చాయి. అందుకోసం ఇప్పటికే సంయుక్త కార్యాచరణను ప్రారంభించాయి. ఈ నిర్మాణాన్ని 2033 నుంచి 2035లోపు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇప్పటికే మొదలైందని రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ చీఫ్ యూరీ బోరిసోవ్ వెల్లడించారు. అయితే, ఇది అనుకు న్నంత సులువు కాబోదని యూరీ అంగీకరించారు. కాక పోతే, 'న్యూక్లియర్ స్పేస్ ఎనర్జీ రంగంలో రష్యాకు అపార నైపుణ్యం ఉంది.. ఈ ప్రాజెక్ట్‌కు ఇది బాగా ఉపయోగపడ నుంది... మేం తలపెట్టిన ప్రాజెక్టు చంద్రునిపై మనిషి శాశ్వత ఆవాసం దిశగా కీలక ముందడుగు కానుంది. అక్కడ మున్ముందు ఎదురయ్యే ఇంధన అవసరాలు, డిమాండ్లను తీర్చేందుకు సోలార్ ప్యానళ్లు సరిపోవు... అణు విద్యుతే ఇందుకు సమర్థమైన ప్రత్యామ్నాయం. కాబట్టి బాగా ఆలోచించిన మీదట ఈ ప్రాజెక్టును ప్రారంభించాం' అని ఆయన వివరించారు. కానీ, చంద్రునిపై అణు విద్యుత్కేంద్రం ఏర్పాటు మాటల్లో చెప్పినంత సులువేమీ కాదు. ఇందుకోసం ఇప్పటికే ఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు యూరీ వెల్లడించారు. తొలి దశలో మానవ ప్రమేయం లేకుండా చంద్రునిపై అణు ప్లాంటు స్థాపన ప్రయత్నాలు పూర్తి ఆటోమేటెడ్ పద్ధతిలో సాగు తాయి. ఇందుకోసం ప్రధానంగా రోబోల రంగంలోకి దింపి.. వాటి సాయంతో పని నడిపిస్తారు. స్పేస్ టగ్‌బోట్ పేరిట అణు విద్యుత్‌తో నడిచే వ్యోమనౌకను అభివృద్ధి చేసే యోచనలో రష్యా ఉంది. ఇందులో భారీ అణు రియాక్టర్‌తో పాటు హై పవర్ టర్బైన్లు కూడా ఉంటాయి. విద్యుత్కేంద్రం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని చంద్రునిపైకి దాని ద్వారా పంపుతారు. నిర్మాణ క్రమంలో వెలువడే అంతరిక్ష వ్యర్థాలు తదితరాలను ఈ నౌక శుద్ధి చేస్తుంది. జాబిల్లిపై అణు విద్యుత్కేంద్రం నిర్మాణంలో ఇమిడి ఉన్న అనేక సాంకే తిక సమస్యలను అధిగమించడంలో రష్యా, చైనా తలమున కలయ్యాయి. కానీ, న్యూక్లియర్ పవర్ ప్లాంటును ఎప్పటిక ప్పుడు చల్లబరచడం అత్యంత కఠినమైన సవాళ్లతో కూడు కున్నది. గతేడాది, చంద్రుడిపై అన్వేషణకు రష్యా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లూనా 25 ప్రయోగం విఫలమై ంది. వ్యోమనౌక దక్షిణ ధ్రువాన్ని చేరే క్రమంలో అదుపు తప్పి పేలిపోయింది. ఆ ఎదురుదెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అయినా, అణు కేంద్రం విషయంలో వెనక్కు తగ్గకూడదనే పట్టుదలగా ఉంది. చైనాతో కలిసి మానవసహిత జాబిల్లి యాత్ర, ఆ వెంటనే చంద్రునిపై శాశ్వత కేంద్రం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. చైనా కూడా 2030 నాటికల్లా తొలి వ్యోమగామిని చంద్రునిపైకి పంపడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎర్ర సముద్రంలో కార్గో నౌకపై హౌతీలు క్షిపణి దాడి..

గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని గత అక్టోబరు 8 నుంచి ఇజ్రాయేల్ సైన్యాలు భీకర దాడులు చేస్తున్నాయి. తమ దేశంలోకి చొరబడి మారణహోమా న్ని సృష్టించిన హమాస్ ముష్కరులపై ప్రతీకారంతో ఇజ్రాయేల్ యుద్ధం సాగిస్తోంది. అటు, హమాస్‌కు మద్దతుగా పలు ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు.. ఇజ్రాయేల్, దాని మిత్ర దేశాల కార్యాల యాలు, నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారుల దాడులు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి. కార్గో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నారు. తాజాగా, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. నౌక కూడా దాడిలో దెబ్బతింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారులు ధ్రువీకరించారు.

గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. యెమెన్ నగరం ఎడెన్‌కు 90 కి.మీ దూరంలో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 11.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బార్బడోస్ జెండా ఉన్న ఈ నౌక చైనా నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు వెళ్తున్నట్లు ట్రాకింగ్ డాటా వెల్లడించింది. గాజాపై ఇజ్రాయేల్ దాడులను వ్యతిరేకిస్తూ పాలస్తీనాకు మద్దతుగా గత నవంబరు నుంచి కార్గో నౌకలపై హూతీ తిరుగుబాటుదారులు చేస్తున్న దాడుల్లో ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి. గ్రీస్ యాజమాన్యానికి చెందిన 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌక బార్బడోస్ జెండాతో వెళుతుండగా ఈ దాడి చోటుచేసుకుంది. దీంతో నౌకకు భారీ ఎత్తున నష్టం వాటిల్లినట్లు యాజమాన్యం తెలిపింది. అటు, హౌతీలు మాత్రం తమ హెచ్చరికలను నౌక సిబ్బంది పట్టించుకోలేదని ప్రకటన చేయడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన యెమెన్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయం... అమాయకులైన ముగ్గురు నౌకా సిబ్బంది చనిపోయారని, ఇది చాలా బాధకరమైన అంశమని పేర్కొంది. నౌకలపై పదే పదే హూతీలు నిర్లక్ష్యపూరితంగా దాడులకు పాల్పడుతూ అంతర్జాతీయ వాణిజ్యానికి విఘాతం కలిగిస్తున్నారని మండిపడింది. ఇది వెంటనే ఆపాలని ఉద్ఘాటించింది. దాడి సమాచారం అందిన వెంటనే నౌక, సిబ్బందికి రక్షణగా అమెరికా నేతృత్వంలోని యుద్ధనౌకలు వెళ్లినట్లు సమాచారం.

# మీ స్టామినా పెంచి, ఆరోగ్యంగా ఉంచే ఫుడ్స్ ఇవే..!



కొందరికి కొంచెం దూరం నడవగానే, పరిగెత్తగానే ఆయాసం వస్తూ ఉంటుంది, వెంటనే ఓ చోట కూర్చుండి పోతారు. ఇంకొందరికి చిన్నపని చేసినా అలసటగా అనిపిస్తుంది, ఎక్కువసేపు ఏ పనీ చేయలేరు. ఈ సమస్యలు అన్నీ స్టామినా లేకపోవడం వల్ల వస్తాయని నిపుణులు అంటున్నారు. మనం ఏపని చేయడానికైనా స్టామినా అవసరం. శారీరకంగా, మానసికంగా యాక్టివ్‌గా ఫిట్‌గా ఉండటానికి స్టామినా చాలా అవసరం. మంచి స్టామినా బరువు తగ్గడానికి సహాయపడతాయి. స్టామినా ఎక్కువగా ఉంటే.. ఫిజికల్ యాక్టివిటీస్ ఎక్కువసేపు చేయగలం, దీంతో క్యాలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. స్టామినా పెరగడానికి పోషకా హారం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీ డైట్ రకరాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న సమతుల్య ఆహారం చేర్చుకోండి. మీ స్టామినా పెంచడానికి సహాయపడే ఆహార పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండ్లు.. అరటిపండ్లలో కార్బోహైడ్రేట్లు, న్యాచురల్ షుగర్స్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అన్ని సీజన్లలో సులభంగా దొరికే.. అరటిపండ్లు మీ స్టామినా పెంచడానికి, మీరు యాక్టివ్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో స్మూతీలా తీసుకోవచ్చు, సాయంత్రం పూట స్నాక్‌గా తీస్నుకోవచ్చు.

ఓట్స్ ఓట్స్‌లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్ బి- కాంప్లెక్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడానికి తోడ్పడతాయి. ఓట్స్‌లోని పోషకాలు.. శక్తిని నెమ్మదిగా, స్థిరంగా విడుదల చేస్తాయి. ఓట్స్, బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తీసుకుంటే స్టామినా పెంచుకోవచ్చు. ?

క్వినోవా.. క్వినోవాలో ప్రొటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి, ఓర్పును మెరుగుపరచడానికి సహాయపడతాయి. మీ డైట్ తరచు ఇది చేర్చుకుంటే.. స్టామినా మెరుగుపరచుకోవచ్చు.

చియా సీడ్స్..చియా సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. చియా సీడ్స్ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి, వాపను తగ్గిస్తాయి. పెరుగు, వోట్మీల్, స్మూతీస్‌పైన చియా సీడ్స్ చల్లుకోండి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి, స్టామినా పెంచుతాయి. రోజూ ఉదయం పూట.. నానబెట్టిన బాదంపప్పులు తినండి. పాలకూరలో ఐరన్, మెగ్నీషియం, అవసరమైన విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది, ఆక్సిజన్ రవాణాను మెరుగుపరుస్తుంది, శక్తి స్థాయిలను పెంచుతుంది. మీ సలాడ్‌లు, శాండ్‌విచ్‌లు, స్టైర్-ఫ్రైస్ లేదా స్మూతీస్‌లో పాలకూరను యాడ్ చేసుకోండి. బీట్‌రూట్‌లో నైట్రేట్‌లు ఎక్కువగా ఉంటాయి, ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. వ్యాయామ పనితీరు, శక్తిని పెంచుతుంది. మీ స్టామినా పెంచుకోవడానికి, రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగండి.

కమల.. కమల పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, న్యాచరల్ షుగర్స్ ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను మెరుగుపరుస్తాయి, అలసటను దూరం చేస్తాయి. శక్తిని పెంచుతాయి.

లీన్ ప్రొటీన్ మాంసాలు, గుడ్లు, చేపలు, టోఫూ వంటి ఆహారాలలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కండరాలను మరమ్మత్తు చేస్తే, శక్తిని ఉత్పత్తి చేస్తే అమైనో యాసిడ్లను అందిస్తుంది. శక్తిని మెరుగుపరచ´డానికి, అథ్లెటిక్ పనితీరుకు మద్దతు ఇవ్వడానికి మీ భోజనంలో లీన్ ప్రొటీన్లను చేర్చుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో కెఫిన్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచుతాయి, శక్తిని అందిస్తాయి, ఓర్పును పెంచుతాయి. దాని ప్రయోజనాలను ఆస్వాదించడానికి మీ రెగ్యులర్ టీ బదులుగా గ్రీన్ టీ తాగండి.

# ఇలా క్లీన్ చేస్తే నగలు మెరిసిపోతాయి



బంగారం అంటే చాలా మందికి ఇష్టమే. వీటిని పార్టీలు, ఫంక్షన్లు, పండుగల సమయంలో ఎక్కువగా వేసుకుంటారు. అయితే, కొత్తగా కొన్నప్పుడు ఉన్నంత మెరుపు వాడే కొద్దీ ఉండదు. అలాంటప్పుడు వాటిని క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో చూద్దాం. బంగారు ఆభరణాలను క్లీన్ చేసేందుకు శుభ్రమైన నీటి గిన్నెలో కొద్ది సోప్ వాటర్ వేయండి. అందులో బంగారు నగలను 15 నిమిషాల పాటు నానబెట్టాలి. తర్వాత టూత్ బ్రష్, సాఫ్ట్ బ్రష్‌తో రుద్దండి. తర్వాత కాటన్ క్లాత్‌తో నగలను తుడవండి. మీ బంగారు ఆభరణాలు కొత్తగా మెరుస్తాయి. మీ బంగారు ఆభరణాలు మెరవడానికి స్నానం చేస్తున్నప్పుడు, రెండు వారాలకి ఓ సారి ఇలా చేయండి.







వజ్రాలు, కెంపులు, పచ్చలు మొదలైన బంగారు ఆభరణాలను శుభ్రం చేయడానికి సబ్బు, నీటిని వాడొచ్చు. బంగారు ఆభరణాల్లోని మురికిని తగ్గిస్తుంది. ముత్యాలు మృదువైన పదార్థాలతో తయారు చేస్తారు. కాబట్టి, తేలికపాటి షాంపూతో క్లీన్ చేయండి. దీంతో క్లీన్ చేయడం మంచిది. దాని రంగు కూడా మారదు. కొద్దిగా టూత్ పేస్టు తీసుకుని బ్రష్‌పై పెట్టి నీరు కలిపి నగలపై రుద్దండి.

దీంతో దుమ్ము, ధూళి పోతుంది. మళ్ళీ నగల నుండి మురికిని క్లీన్ చేసేందుకు శుభ్రమైన నీటిలో ముంచిన మృదువైన వస్త్రాన్ని ఉపయోగించండి. టూత్‌పేస్టుతో మురికిని తగ్గిస్తాయి. బంగారు ఆభరణాలు గిన్నెలో ఉంచండి. అవి మునిగేవరకూ గోరువెచ్చని నీరు పోసి. దీని వల్ల ఆర్నమెంట్స్ నుంచి మురికి, జిడ్డు తగ్గుతుంది. ఆభరణాలను వేడి నీటిలో ఉంచి మెత్తని బ్రష్, కాటన్ క్లాత్‌తో క్లీన్ చేయాలి. నగలు ఇంకా జిడ్డుగా ఉంటే మెరుస్తాయి. వీటిని మరువొద్దు.. బంగారు ఆభరణాలను క్లీన్ చేసేటప్పుడు గట్టిగా స్క్రబ్ చేయొద్దు. మెల్లిగా చేయాలి. స్టోన్స్ ఉంటే వాటిని మరీ మెల్లిగా చేయాలి. రాళ్ళతో తయారైన వాటిని ప్రొఫెషనల్స్‌తోనే క్లీన్ చేయాలి. దీనివల్ల మెరుపు వస్తుంది. వీటిని ఎలా పడితే అలా కాకుండా వాటి కోసం కేటాయించిన కంటెయినర్‌లోనే పెట్టాలి.

# మగవారికి బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..



చాలామంది మగవారిని ఇబ్బందిపెట్టే సమస్యల్లో బట్టతల ఒకటి. నలభై ఏళ్లు దాటిన తర్వాత, ఇలా జుట్టు రాలితే పెద్దగా పట్టించుకోరు. కానీ ఈ రోజుల్లో చిన్నవయస్సులోనే బట్టతల వచ్చేస్తోంది. చిన్నవయస్సులోనో బట్టతల వచ్చియ. వయస్సు మీదపడిన వారిలా కనిపిస్తుంటారు. దీని కారణంగా నలుగురిలో తిరగడానికి సిగ్గుపడుతుంటారు, ఆత్మన్యూనతకు గురవుతుంటారు. జన్యుపం´మైన, హార్మోన్ కారణాల వల్ల పురుషులలో బట్టతల వచ్చే అవకాశం ఉంది. బట్టతల రావడానికి పురుష హార్మోన్ అయిన టెస్టోస్టిరాన్ జన్యు పరమైన కారణాలతో తలపై చర్మంలో డీ హైడ్రో టెస్టోస్టిరాన్‌గా మారిపోవడంతో వేగంగా వెంట్రుకలు ఊడిపోతాయి. యుక్త వయస్సులో టెస్టోస్టిరాన్ పెరుగుతున్న దశ నుంచే వెంట్రుకలు రాలిపోవడం మొదలవుతాయి. జన్యుపరమైన కారణాలు బట్టతల రావడానికి ప్రధాన కారణమైనప్పటికీ.. మగవారిలో బట్టతల రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

కొన్ని రకాల మందులు వాడితే..కొన్ని రకాల మందులు బట్టతలకు కారణం అవుతాయి. క్యాన్సర్, అధిక రక్తపోటు, డిప్రెషన్, ఆర్థరైటిస్ ట్రీట్మెంట్‌కు వాడే మందులు.. జుట్టు రాలడానికి కారణమవుతాయి. మీరు ఏదైనా మందులు వాడే ముందు.. జుట్టు రాలే ప్రమాదం గురించి వైద్యులతో మాట్లాడండి. కొన్ని సందర్భాల్లో, ప్రత్యామ్నాయ మందులు అందుబాటులో ఉండవచ్చు.

హార్మోన్ల అసమతుల్యత.. ముందుగా చెప్పినట్లుగా హార్మోన్ల అసమతుల్యత, ముఖ్యంగా అధిక పురుషుల బట్టతలకి దోహదం చేస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు, హార్మోన్ల చికిత్సల వంటి వైద్య పరిస్థితుల కారణంగా బట్టతల వచ్చే అవకాశం ఉంది. అంతర్లీనంగా ఉన్న హార్మోన్ల సమస్యకు చికిత్స చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారించవచ్చు లేదా రివర్స్ చేయవచ్చు.

వయస్సు.. పురుషులలో వయస్సు పెరిగే కొద్దీ.. టెస్టోస్టెరాన్ స్థాయిలు క్రమంగా తగ్గుతూ ఉంటాయి. దీని కారణంగా జుట్టు రాలే అవకాశం ఉంది. దీన్ని నివారించలేనప్పటికీ.. ముందే మీ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే.. హెయిర్ ఫాల్ సమస్యను నివారించవచ్చు. ప్రత్యేకంగా రూపొందించిన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగిస్తే.. మీ జుట్టు రాలకుండా నివారించవచ్చు. పోషకాహార లోపం..

పోషకహారలోపం కారణంగా.. జుట్టు రాలే అవకాశం ఉంది. విటమిన్లు ఎ, సి, డి, ఇ, బయోటిన్, ఐరన్ సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకుంటే.. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, బట్టతల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఒత్తిడి.. దీర్ఘకాలిక ఒత్తిడి సాధారణ హెయిర్ గ్రోథ్ సైకిల్‌కు అంతరాయం కలిగిస్తుంది, ఫలితంగా హెయిర్ ఫాల్ సమస్య ఎక్కువవుతుంది. దీర్ఘశ్వాస వ్యాయామాలు, మ్యూజిక్ వినడం వంటివి మీ ఒత్తిడిని తగ్గిస్తాయి.





వైద్య పరిస్థితులు.. స్కాల్ప్ ఇన్ఫెక్షన్లు, కీమోథెరపీ వంటి కొన్ని వైద్య పరిస్థితులు జుట్టు రాలడానికి కారణమవుతాయి. ఈ కేసులను నిర్వహించడంలో అంతర్లీన స్థితికి చికిత్స చేయడం, వైద్య సలహా తీసుకోవడం చాలా కీలకం.



హెయిర్‌స్టైలింగ్స్ ఎక్కువగా చేసుకుంటే బట్టతల వచ్చే అవకాశం ఉంది. హాట్ స్టైలింగ్ టూల్స్, కఠినమైన కెమికల్స్ ఎక్కువగా ఉపయోగిస్తే.. వెంట్రుకల కుదుళ్లు దెబ్బతింటాయి, ఇది హెయిర్ ఫాల్‌కు కారణం అవుతుంది.స్మోకింగ్.. స్మోకింగ్ రక్తప్రసరణ, హెయిర్ ఫోలికల్స్‌పై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది, హెయిర్ ఫాల్‌కు కారణం అవుతుంది. స్మోకింగ్ మానేస్తే మీ ఆరోగ్యానికి మంచి జరగుతుంది, బట్టతల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# మగవారు ఫ్యాషన్‌గా...

డ్రెస్సింగ్‌ని బట్టి మనం ఫ్యాషన్‌గా కనిపిస్తుంటాం. కొంతమందికి ఫ్యాషన్‌గా కనిపించాలని ఉంటుంది. కానీ, ఏ టిప్స్ పాటించాలో తెలియదు. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించాలి. వాటి వల్ల చూడ్డానికి ఫ్యాషన్‌గా కనిపించడమే కాదు. కాన్ఫిడెంట్‌గా కూడా ఫీల్ అవుతారు. అందుకోసమే మగవారు ఫాలో అవ్వాల్సిన ఫ్యాషన్ హ్యాక్స్ గురించి తెలుసుకుందాం. అయితే, ఈ మధ్యకాలంలో జీన్స్ లూజ్‌గా వేసుకోవడం ఫ్యాషన్ అయిపోయింది. కానీ, ఇది ఆడవారికి



బావుంటుంది. కానీ, మగవారికి అంతగా సెట్ అవ్వదు. కాబట్టి, మీకు పర్ఫెక్ట్‌గా కుదిరే జీన్స్ వేసుకోండి. దీని వల్ల చూడ్డానికి చక్కగా కనిపిస్తారు. చాలా మంది టీ షర్ట్స్ వేసుకుంటారు. వాటి మీదకి కచ్చితంగా మ్యాచింగ్ జీన్స్‌తో పేర్ చేయాలని గుర్తుపెట్టుకోండి. అప్పుడే ఆ డ్రెస్‌కి పర్ఫెక్ట్ లుక్ వస్తుంది. అంతేకానీ, అప్పర్ వేర్, లోయర్ వేర్ డిఫరెంట్‌గా ఉంటే చూడ్డానికి అస్సలు బాగోదు. ఏదైనా ఫ్యాషన్ వస్తే అంతా దానినే ఫాలో అవుతుంటారు. కానీ, అలా ఎప్పుడు చేయొద్దు. మీరు కూడా కొన్నింటిని ట్రై చేయండి. కొత్తకొత్తవి ట్రై చేయడంలో తప్పు లేదు. అయితే, అవి మనం వేసుకోవడానికి బావుంటాయా లేదా సూట్ అవుతాయా లేదా అని ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. ఎందుకంటే అందరికీ అన్ని సూట్ అవ్వవని గుర్తుంచుకోవాలి.

అదే విధంగా, మనం వెళ్ళే అకేషన్‌ని బట్టి డ్రెస్సింగ్ ఉండాలి. అన్నింటికీ ఒకే డ్రెస్సెస్‌ని వేసుకోవడం చేస్తుంటారు. అలా ఎప్పుడు కూడా వేసుకోవద్దు. గుడికి వెళ్లేటప్పుడు ట్రెడిషనల్, సినిమాకి వెళ్ళినప్పుడు ట్రెండీగా ఇలా అకేషన్‌ని బట్టి మీ డ్రెస్సింగ్ ఉండాలని గుర్తుపెట్టుకోండి.

# నాజుకుగా అవుతారు, సులభం కూడా..!



ప్రస్తుతం ఎంతోమంది ఎదుర్కొంటున్న సమస్య.. అధికబరువు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2 వందల కోట్ల మంది మధ్య వయస్కులు ఈ సమస్యతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అధిక బరువు కారణంగా శారీరక సమస్యలే కాదు.. మానసిక సమస్యలూ ఎదురవుతాయి. పెరిగిన బరువు తగ్గడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీరు ఈ కోవకు చెందినవారైతే.. 30-30-30 రూల్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. 30-30-30 రూల్ సులభంగా, ఆచరణాత్మకంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది మన లైఫ్‌స్టైల్, ఆహార అలవాట్లలో అర్థవంతమైన మార్పులు చేయడానికి తోడ్పడుతుంది. రోజువారీ కేలరీల తీసుకోవడం, శారీరక శ్రమ, తెలివిగా ఆహారాన్ని తీసుకోవడం వంటి నిర్మాణాత్మక విధానాన్ని 30-30-30 రూల్ ప్రోత్సహిస్తుంది. అసలు 30-30-30 రూల్ అంటే ఏమిటి, ఎలా పాటించాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఈ 30-30-30 రూల్‌లో మొదటి రూల్ క్యాలరీ కంట్రోల్‌పై దృష్టి పెట్టడం. ఈ రూల్ ప్రకారం మీ రోజువారీ క్యాలరీల ఇన్‌టేక్‌ను సుమారు 30% తగ్గించాల్సి ఉంటుంది. ఇది కష్టమేమి కాదు, ఇది రోజూ పాటిస్తే.. అలవాటుగా మారుతుంది. మీరు క్యాలరీ ఇన్‌టేక్ తగ్గించడానికి.. క్యాలరీల అవసరాలను కౌంట్ చేయండి. దీనికోసం దృష్టి పెట్టాలి. ఉదాహరణకు, మీ %ుణజుజు% రోజుకు 2,000 కేలరీలు ఉంటే, మీరు దాదాపు 1,400 కేలరీలు తినాలని టార్గెట్



పెట్టుకోండి. మీ డైట్‌లో సమతుల్య ఆహారం తీసుకోవాలి, పోషకాలు సమృద్ధిగా ఉండాలి. రోజూ సరిపడా నీళ్లు తాగాలి.

30 నిమిషాలు వ్యాయామం చేయండి.. ఈ 30-30-30 రూల్‌లో రెండో రూల్.. 30 నిమిషాల వ్యాయామం. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. బరువు తగ్గడమే కాదు, మీ ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది. వ్యాయామం మీ జీవక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని టార్గెట్ పెట్టుకోండి. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి ఎక్స్‌అర్‌సైజ్‌లు చేయవచ్చు. మీరు కావాలనుకుంటే.. మీ వర్క్‌అవుట్ టైమ్‌ను పెంచుకోవచ్చు. ఏరోబిక్ వ్యాయామాలు.. మీ రొటీన్‌లో చేర్చుకుంటే కొవ్వు త్వరగా కరుగుతుంది. ఈ రోజుల్లో చాలామంది భోజనం చేసేప్పుడు ఫోన్, టీవీ లాంటివి చూస్తూ ఉంటారు. తినే ఆహారంపై ధ్యాస పెట్టరు. మీ భోజనాన్ని ఆస్వాదించడానికి కనీసం 30 నిమిషాలు కేటాయించండి. ప్రతి ముద్దను, బైట్‌ను ఆస్వాదించండి. మైండ్‌ఫుల్‌గా తినడం వల్ల కడుపు త్వరగా నిండిన ఫీలింగ్ వస్తుంది, అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. మీ ఆహారాన్ని నెమ్మదిగా నమలండి, దీంతో జీర్ణక్రియపై పనిబారం తగ్గుతుంది, శరీరం పోషకాలను బాగా గ్రహిస్తుంది. మీ ఆహారాన్ని ఎంజాయ్ చేస్తూ, బుద్ధి పూర్వకం గా తింటే.. బరువు తగ్గడమే కాదు, మీ ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల్య ఆహారం, మైండ్‌ఫుల్ ఈటింగ్ దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును కూడా తగ్గిస్తాయి.

# మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లే..

నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం. ఇందులో భాగంగానే మానసిక సమస్యలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తారు. ముఖ్యంగా పిల్లలు ఈ సమస్యలతో సతమతమవ్వకుండా తల్లిదండ్రలు, టీచర్స్ కీ రోల్ పోషిస్తారు. పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి. అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసికంగా ఆరోగ్యంగా చేయడానికి ఈ రోజు కీ రోల్ పోషిస్తుంది. మంచి జీవితాన్ని అనుభవించాలంటే మానసిక, శారీరక ఆరోగ్యం చాలా అవసరం. ఈ రోజు లక్ష్యం ఏంటి.. చుట్టు పక్కల ఉన్నవారు వారి ఆలోచనలు బహిరంగంగా పంచుకోవడానికి, సపోర్ట్ ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒకరికి ఒకరు సపోర్ట్ చేయాలి. పేదరికం, హింసకు గురవ్వడం, శారీరక, మానసిక మార్పుల కారణంగా పిల్లల్లో ముఖ్యంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న ఆరుగురిలో ఒకరికి మానసిక సమస్యలొస్తాయి. అందుకే టీనేజ్‌లో ఉన్న వారి సమస్యల్ని గుర్తించి వాటిని పరిష్కరించడం వల్ల ఫ్యూచర్ బెటర్‌గా ఉంటుంది.ప్రపంచ వ్యాప్తంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న ఏడుగురిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. అయితే, వీటికి రెగ్యులర్‌గా ట్రీట్‌మెంట్స్ ఉండవు.



టీనేజ్‌లో సమస్యలు.. టీనేజ్‌లో ఉన్నవారికి మానసిక సమస్యలు రావడం సాధారణం. పెద్దవారిలో కంటే యువకుల్లో ఆందోళన సమస్యలు ఎక్కువగా ఉంటాయి. 10 నుంచి 14 సంవత్సరాల వయస్సులో 3.6 శాతం మందికి ఆందోళన, 1.1 శాతం మందికి డిప్రెషన, 15 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న వారికి 4. 6 శాతం మందికి ఆందోళన, 2.8 శాతం మందికి డిప్రెషన్ వంటి సమస్యలతో ఉన్నారని చెబుతున్నారు. ఇది వారి చదువుపై ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. దీని వల్ల ఒంటరితనం పెరిగి డిప్రెషన్ ఆత్మహత్యలకి కారణమవుతుంది. టీనేజ్‌లోని పిల్లలకి వారి ప్రవర్తనలో మార్పులు సహజం. వారికి అటెన్షన్ డెఫిసిట్, హైపర్ యాక్టివ్ డిజార్డర్, ఏకాగ్రత లేకపోవడం, హైపర్ యాక్టివ్ వంటి సమస్యలతో పాటు సంబంధం లేకుండా ప్రవర్తించొచ్చు. 10 నుంచి 14 సంవత్సరాల వయసు ఉన్నవారికి 3. 1శాతం, 15 నుంచి 19 సంవత్సరాల వయసులో 2.46 శాతం మందికి ప్రవర్తనా సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఇవే కాకుండా, అనోరెక్సియా, ఆత్మహత్య ఆలోచనలు వంటి సమస్యలతో పాటు శరీర బరువు పెరగడం వంటి సమస్యలు తగ్గేందుకు ఏం చేయాలో చూద్దాం. పిల్లలు తమ ఫ్యూచర్ లైఫ్ ఎలా ఉండాలనే టెన్షన్‌లో ఉంటారు. ఇలాంటప్పుడు మానసికంగా దృఢంగా ఉండాలి. అదే విధంగా మీరు కావాలనుకుంటే ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవాలి.



# ఆ రైతులకు బిగ్ షాక్.. రైతు భరోసా, బీమా బంద్..

ఆదిలాబాద్: జిల్లా వాంకిడి మండలంలో గంజాయి సాగు, విక్రయం ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సెప్టెంబర్ మొదటి తారీఖున బనార్‌కొసారలో ఒక యువకుడు గంజాయి అమ్ముతూ పట్టుబడగా.. చిన్నవాంకిడిలో మరో వ్యక్తి మూడవ తేదీన అదుపులోకి వెళ్లాడు. అనంతరం అర్లి గ్రామ శివారులో పత్తి పొలంలో సాగు చేస్తున్న ఇద్దరు రైతులను 10వ తేదీన పోలీసులు పట్టుకున్నారు. ఇలా గంజాయిని బహిరంగాగానే సాగు చేస్తూ.. ఎవరికీ కనిపించకుండా మెయింటేన్ చేస్తున్నారు. వీటిపై వారికి ఎన్ని సార్లు అవగాహన కల్పించినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోతోంది. చివకు అధికారులు ఓ నిర్ణయానికి వచ్చారు.

ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి సాగుపై పోలీసులు, ప్రభుత్వం సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. వాంకిడి మండలంలోని బనార్‌కొసారలో ఒక యువకుడు, చిన్నవాంకిడిలో మరొకరు గంజాయి విక్రయిస్తుండగా పట్టుబడ్డారు. అర్లి గ్రామ శివారులో పత్తి పొలాల్లో సాగు చేస్తున్న ఇద్దరు రైతులు కూడా అదుపులోకి వెళ్లారు. ఈ సంఘటనలు జిల్లాలో సమస్య తీవ్రతను బయటపెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది రైతులు పత్తి, కంది వంటి పంటల మధ్యలో రహస్యంగా గంజాయి సాగు చేస్తున్నారు. అటవీ ప్రాంతాలు విస్తారంగా ఉండటం, పోలీసులు ప్రతి మూలలో నిఘా ఉంచడం కష్టతరమవ్వడం వల్ల, కొందరు ఈ అవకాశం వినియోగిస్తున్నారు. సాగు చేసిన మొక్కలను ఎండబెట్టి పొట్లాలుగా మార్చి, మహారాష్ట్ర, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు దళారుల ద్వారా రవాణా చేస్తున్నారు. ఈ దందా వల్ల కొందరు లక్షల్లో తక్షణం లాభాలు పొందుతున్నా. చివరికి జైలుశిక్షలు, జరిమానాలు తప్పడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఈ అక్రమాన్ని అరికట్టేందుకు పలు కఠిన చర్యలు తీసుకుంటోంది. పోలీసులు మాత్రమే కాకుండా.. ప్రత్యేక విభాగాలు కలిసి పనిచేస్తున్నాయి. గంజాయి సాగు లేదా విక్రయానికి పాల్పడిన రైతులకు రైతు భరోసా, రైతు భీమా వంటి కీలక పథకాల లబ్ధిని నిలిపివేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. అంటే.. గంజాయి సాగులో చిక్కితే కుటుంబానికి అండగా ఉండే ప్రభుత్వ సహాయం పూర్తిగా కోతకు గురవుతుంది.

రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలు, సరిహద్దు మండలాల్లో ప్రత్యేకంగా "ఈగిల్ ఆపరేషన్" పేరిట క్షుణ్ణ తనిఖీలు జరుగుతున్నాయి. ఈ చర్యలలో డ్రోన్ల సహాయంతో పంటల పరిశీలన, రహస్య ప్రదేశాల్లో శోధన, సమాచారం ఇచ్చిన వారికి రహస్య రక్షణ వంటి చర్యలు ఉంటాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఈగిల్ బృందాలు గంజాయి మొక్కలను తవ్వి ధ్వంసం చేశాయి.

# రెండు ఆటోలు ఢీ.. ముగ్గురు మృతి..

మహబూబ్‌నగర్: జిల్లా భూత్పూర్ మండలంలోని కొత్తమొల్గర గ్రామ సమీపంలో గురువారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వచ్చిన రెండు ఆటోలు ఢీకొనడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రాంతమంతా విషాద వాతావరణాన్ని సృష్టించింది. వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురం మండలానికి చెందిన ముగ్గురు ప్రయాణికులు భూత్పూర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం కారణంగా మరో ఆటోను ఢీకొట్టాడు.

ఢీకొన్న శబ్దం విన్న స్థానికులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. గట్టుకాడిపల్లి గ్రామానికి చెందిన సంపల్లి వంశీ (24), హైదరాబాద్‌కి చెందిన నర్సింహారెడ్డి (57) అక్కడికక్కడే మృతి చెందగా.. దొంతికుంట తాండాకు చెందిన పాత్లవత్ సక్రి (34)ను ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వల్ల తమ కుటుంబాలను మాత్రమే కాకుండా.. ఎదుటి వారి కుటుంబాలకు కూడా నష్టం తెస్తుంది. రోడ్లపై ప్రయాణం సురక్షితంగా సాగాలంటే డ్రైవర్లు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరి ప్రాణాలకు రక్షణ కవచంలాంటివి. వేగం నియంత్రణ, సీటు బెల్ట్ వాడకం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, వాహనాల మధ్య దూరం పాటించడం వంటి నియమాలు అమలు చేస్తే ఇలాంటి ఇలాంటి ప్రమాదాలు తగ్గుతాయి. ప్రాణాలను కాపాడే మార్గం రోడ్డు నియమాలను కచ్చితంగా అనుసరించడం ద్వారానే సాధ్యమవుతుంది. భద్రతను కాపాడటం మనందరి బాధ్యత.

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది. భార్యను కోల్పోయిన బాధను భరించలేని భర్త ప్రాణత్యాగ యత్నానికి దిగడం అక్కడి ప్రజలను కుదిపేసింది. జమ్మికుంటకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు దిడ్డి శ్రీదేవి (53) ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సామాజికంగా చురుకైన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆమె మరణం కుటుంబ సభ్యులకే కాదు.. పరిసర ప్రాంతాల వారికి కూడా తీవ్ర షాక్ ఇచ్చింది. అయితే భార్య లేకుండా జీవించడం అసాధ్యమని భావించిన భర్త, మాజీ వార్డు కౌన్సిలర్ దిడ్డి సుధాకర్, ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే సమీప ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# కుమారుడి రిసెప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే..

మిర్యాలగూడ: నేటి కాలంలో వివాహం అంటే ఎంత ఖర్చుతో కూడుకున్న వ్యవహారమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సామాన్యులు మొదలు సెలబ్రిటీలు, బడా బాబులు ఒక్కరేంటి దాదాపు నూటికి 99 శాతం మంది పెళ్లి కోసం భారీగా ఖర్చు చేస్తారు. లక్షల రూపాయలు మొదలు కోట్ల రూపాయల డబ్బు నీళ్లలా ఖర్చు చేయడానికి వెనకాడరు. నూటికి ఒక్కరో ఇద్దరో మాత్రమే.. ఇంత ఆడంబరం అవసరం లేదు.. ఆ డబ్బుతో సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయవచ్చని ఆలోచిస్తారు. తమ పెళ్లికి అయ్యే మొత్తంతో అవసరంలో ఉన్న వారిని ఆదుకుంటారు. గతంలో కొందరు ఇలానే పెళ్లి సింపుల్‌గా చేసుకుని.. ఆ డబ్బుతో పేదలకు ఇళ్లు, తమ దగ్గర పని చేసే వారికి ఆర్థిక సాయం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి తెలంగాణ ఎమ్మెల్యే చేరారు. ఆయన కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక రద్దు చేసుకుని.. ఆ మొత్తంతో లక్ష మంది రైతులకు లబ్ధి చేకూర్చే నిర్ణయం తీసుకున్నారు. ఆ వివరాలు..

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతుల కోసం మంచి మనసు చాటుకున్నారు. కుమారుడి పెళ్లి రిసెప్షన్ వేడుక రద్దు చేసిన ఆయన.. అందుకు ఖర్చు అయ్యే మొత్తం రూ. 2 కోట్లను రైతులకు విరాళంగా



అందించేందుకు ముందుకు వచ్చారు. అసలేం జరిగిందంటే.. ఇటీవలే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. పెళ్లి తర్వాత మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని భావించారు. ఇందుకు రూ. 2 కోట్లు ఖర్చు చేయాలని అనుకున్నారు.

అయితే ఇటీవల కాలంలో రైతులు యూరియా కోసం నానా తిప్పలు పడుతున్న సంగతి తెలిసిందే. దీంతో లక్ష్మారెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి తన కొడుకు వివాహ రిసెప్షన్ వేడుక చేసే బదులు.. ఆ మొత్తంతో రైతులకు ఉపయోగపడే పని చేస్తే మంచిదనుకున్నారు. అనుకున్నట్లుగానే.. ఆ రెండు కోట్ల రూపాయలతో.. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తాను ఉచితంగా అందించాలని నిర్ణయించకున్నారు.

సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ యూరియా పంపిణీ జరిపించాలని భావించిన బత్తుల లక్ష్మారెడ్డి.. తాజాగా తన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఆపై తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలని కోరుతూ.. సీఎం రేవంత్‌కు రూ. 2 కోట్ల రూపాయల చెక్ అందించారు. ఈ మొత్తంతో లక్షమంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. రైతుల కోసం ఇంత మంచి నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం రైతులు కూడా ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యుల ప్రశంసిస్తున్నారు.

ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మ్యాన్.. ఆయన ప్రమేయం లేకుండానే మార్క్‌ఫెడ్ అధికారులకు కాల్ చేసి.. తాను ఎమ్మెల్య పీఏను అని చెప్పి.. యూరియా లారీ కావాలని బురిడీ కొట్టించే ప్రయత్నం చేయడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఇప్పుడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.. లక్ష మంది రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో యూరియా బస్తా ఫ్రీగా పంపిణీ చేయడానికి ముందుకు రావడం ఆసక్తికరంగా మారింది.

# గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీలు..

తెలంగాణ: గురుకుల విద్యాసంస్థలు రాష్ట్ర విద్యా రంగంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. ఇటీవల ఖాళీలను నేరుగా నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేసినప్పటికీ.. ఇంకా సిబ్బంది కొరత కొనసాగుతోంది. ముఖ్యంగా మైనారిటీలకు సంబంధించిన గురుకుల విద్యా సంస్థల్లో పరిస్థితి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 3,488 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామకాలు నేరుగా కాకుండా ఔట్‌సోర్సింగ్ విధానంలో జరగనున్నాయి. దీనికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేసి.. 31 విభాగాల్లో అవసరమైన సిబ్బందిని నియమించడానికి అనుమతి ఇచ్చారు. ఈ ఉద్యోగాలు పూర్తిగా ఔట్‌సోర్సింగ్ నియమావళి ప్రకారం భర్తీ చేయబడతాయి.

గురుకుల విద్యాసంస్థలు విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు ఆహారం, వసతి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో సమగ్ర అభివృద్ధి కల్పించడం లక్ష్యంగా పనిచేస్తాయి. కానీ, తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల పాఠ్య ప్రణాళిక అమలులో ఆటంకాలు కలుగుతున్నాయి. అందుకే ఈ ఖాళీల భర్తీతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ గురుకుల పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. బోధనలో నాణ్యతకు



ప్రాధాన్యతనిస్తూ ఉపాధ్యాయులతో పాటు నిర్వాహక సిబ్బంది పాత్ర కూడా ఎంతో కీలకం. ఈ నియామకాలు పూర్తవడం ద్వారా విద్యా వాతావరణం మరింత బలోపేతం అవుతుంది. విద్యార్థులకు సమయానికి పాఠాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయ సేవలు అందించే అవకాశాలు పెరుగుతాయి.

# హైదరాబాద్‌లో గల్లంతై 60 కిలోమీటర్ల దూరంలో..

హైదరాబాద్: గత నాలుగైదు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం చిగురుటాకులా వణికిపోతోంది. నాలుగు రోజుల క్రితం అనగా ఆదివారం సాయంత్రం కురిసిన కుంభవృష్టికి నగరంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తులు నాలాల్లో పడి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం కురిసిన వరద ప్రవాహానికి.. అఫ్జల్ సాగర్, వినోబా నగర్ నాలాల్లో పడి ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. అఫ్జల్ సాగర్ నాలాలో అర్జున్,రాము అనే మామ,అల్లుళ్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోగా.. వినోబా నగర్ నాలాలో దినేష్ (సన్నీ) అనే వ్యక్తి గల్లంతయ్యాడు. నాలుగు రోజులు గడుస్తున్నా వారి ఆచూకీ లభించలేదు. గల్లైంతన వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

ఇదిలా ఉంటే మామ, అల్లుడు కొట్టుకుపోయిన ఘటనలో.. ఒక వ్యక్తికి సంబంధించని ఆచూకీ లభ్యం అయినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో గల్లైంతన వీరిలో ఒకరు.. 60 కిలోమీటర్ల దూరంలో తేలినట్లు తెలిసింది. హైదరాబాద్ మెహిదీపట్నంలో అఫ్జల్ సాగర్ కాలనీలో అర్జున్, రాము అనే మామ, అల్లుళ్లు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 14,



ఆదివారం నాడు కొట్టుకుపోయిన వీరిలో అల్లుడు అర్జున్ డెడ్ బాడీ తాజాగా లభ్యం అయ్యింది. నల్గొండ జిల్లాలోని సంగెం గ్రామ సమీపంలో ఇతడి మృతదేహం దొరికింది. హైదరాబాద్ నాలలో గల్లంతైన అర్జున్ డెడ్ బాడీ.. సుమారు 60 కిలోమీటర్ల దూరం కొట్టుకుపోయి.. భువనగిరి జిల్లాలో వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలో.. మూసీ నది లోలెవల్ బ్రిడ్జి దగ్గర లభ్యమయ్యింది. ఆ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. పోస్టుమార్టం తర్వాత.. మృతుడికుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. మామ, అల్లుడు వరదల్లో గల్లంతవ్వడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో.. తమకు ఆధారం లేదని.. ప్రభుత్వమే ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటనలో గల్లంతైన మరో వ్యక్తి ఆచూకీ ఇంకా తెలియలేదు. కానీ అతడు కూడా చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు.

ముషీరాబాద్‌లోని వినోబా నగర్ నాలాలో దినేష్ (సన్నీ) అనే వ్యక్తి గల్లంతైన సంగతి తెలిసిందే. అతడి కోసం భార్య రాజశ్రీ, మూడేళ్ల కొడుకు కార్తీక్ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. దినేష్ పేస్ట్ కంట్రోలర్‌గా పనిచేస్తూ భార్య, కొడుకును పోషిస్తున్నాడు. ఇదిలా ఉంటే దినేష్ భార్య రాజశ్రీ కథ వింటే కన్నీళ్లు ఆగవు. ఆమె ఒక అనాథ. తల్లిదండ్రులు లేరు. దీంతో అనాథాశ్రమంలోనే పెరిగింది. ఈక్రమంలో దినేష్ ఆమెని లవ్ మ్యారేజ్ చేసుకున్నాడు. అనాథ అయిన తనకు ఓ తోడు దొరికిందని రాజశ్రీ సంబరపడింది. కానీ ఆ సంతోషం ఎంతో కాలం నిలవలేదు. జీవితాంతం తోడుగా ఉంటాడని భావించిన దినేష్.. ఇప్పుడిలా గల్లంతవ్వడంతో.. తాను మళ్లీ అనాథను అయ్యానని బోరున విలపిస్తోంది.

# అనాథనైన నన్ను దేవుడు మళ్లీ అనాథను చేశాడు..

హైదరాబాద్: గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం అతలాకుతలమవుతోంది. ఆదివారం సాయంత్రం వర్షం బీభత్సం సృష్టించింది. వరద ప్రవాహానికి అఫ్జల్ సాగర్, వినోబా నగర్ నాలాల్లో పడి ముగ్గురు వ్యక్తులు కొట్టుకుపోయారు. వారి ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రత్యేక బృందాల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటన జరిగి 4 రోజులు గడిచిపోయినా వారి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆశలు సన్నగిల్లిపోతున్నాయి. ఆసిఫ్నగర్ మంగారి బస్తీలోని అఫ్జల్ సాగర్ నాలాలో అర్జున్, అతని అల్లుడు రాము వరద ప్రవాహానికి కొట్టుకుపోగా.. ముషీరాబాద్లోని వినోబా నగర్ నాలాలో దినేష్ (సన్నీ) గల్లంతయ్యాడు.దినేష్ గల్లంతైన చోటే అతని భార్య రాజశ్రీ, మూడేళ్ల కొడుకు కార్తీక్ బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్నారు. దినేష్ పేస్ట్ కంట్రోలర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం రాత్రి భారీ వర్షంలో ద్విచక్రవాహనంపై నాలా పక్కన వెళ్తుండగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. దినేష్ గల్లంతైనప్పటి నుంచి సుమారు 30 మంది బృందం నాలా వెంట గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం కనిపించలేదు. అయితే దినేష్ భార్య రాజశ్రీ కథ వింటే కన్నీళ్లు ఆగవు. ఆమె ఒక అనాథ. తల్లిదండ్రులు లేకపోవటంతో అనాథాశ్రమంలోనే పెరిగింది. ఈ క్రమంలో దినేష్ ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. దీంతో రాజశ్రీ మురిసిపోయింది. తనకంటూ ఓ తోడు దొరికిందని.. తాను ఇప్పుడు అనాథను కాదని సంబరపడింది. కానీ విధికి కన్నుకుట్టిందో ఏమో.. నాలా దినేష్‌ను మింగేయటంతో ఆమె మళ్లీ అనాథ అయ్యింది. తనకు దేవుడు అన్యాయం చేసి మళ్లీ అనాథను చేశాడని బోరున విలపిస్తోంది. ఆదివారం రాత్రి మా ఆయన నాలాలో కొట్టుకుపోయాడు. ఈరోజుకు నాలుగు రోజులు అవుతుంది. ఇప్పటికీ మా ఆయన ఆచూకీ దొరకలేదు. ఎవరూ పట్టించుకోవట్లేదు. చివరి చూపు చూద్దామంటే కనీసం శవం కూడా దొరకట్లేదు. నేనో అనాథను.. మా ఆయన ఉన్నాడనే ధైర్యంతో బతుకుతున్నా. ఇప్పుడు మా ఆయన కూడా నాకు దూరమై మళ్లీ అనాథనయ్యా. ఇప్పుడు నాకు ఎవరూ లేరు.' అంటూ రాజశ్రీ ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఆమె మాటలు విన్న స్థానికుల కంటతడి పెట్టుకున్నారు.

# జ్యూస్ తాగుతూ గుండెపోటుతో యువకుడు మృతి

మనిషి జీవితం నీటి బుడగలాంటింది. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. అప్పటి వరకు సరదాగా ఉన్నవారు కూడా ఆకస్మాత్తుగా వచ్చే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతుంటారు. తాజాగా.. హైదరాబాద్ శివారు ఇబ్రహీంపట్నంలోనూ విషాదకర ఘటన చోటు చేసుకుంది. జ్యూస్ తాగడానికి వచ్చిన యువకుడు గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. చూస్తుండగానే క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయాడు. యువకుడి అకాల మరణం స్థానికులను, అతని కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఖమ్మం జిల్లాలోని పల్లిపాడుకు చెందిన ఏకలవ్య అనే యువకుడు ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ఓ జ్యూస్ షాప్ వద్ద జ్యూస్ తాగేందుకు వెళ్లాడు. ఆర్డర్ ఇచ్చిన జ్యూస్ తాగుతుండగా.. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. దాంతో అతను అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. యువకుడి పరిస్థితి గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. సీపీఆర్ చేసి అతడి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో పోలీసులకు సమాచారం అందించారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో.. పోలీసులు హుటాహుటిన తమ వాహనంలోనే ఏకలవ్యను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ దురదృష్టవశాత్తు, అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. 30 ఏళ్ల యువకుడు గుండెపోటుతో మరణించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పోలీసులు ఏకలవ్య మృతి విషయాన్ని అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వందేభారత్ ట్రైన్ టైమింగ్స్ మారాయి..

దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్ల షెడ్యూల్‌లలో మార్పులు చేసింది. అక్టోబర్ 21 నుంచి కొంకణ్ రైల్వే నాన్-మాన్సూన్ టైమ్‌టేబుల్ అమలులోకి రానుంది. డిసెంబర్ 3 నుంచి ఎర్నాకులం-బెంగళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను సాధారణ ఎక్స్‌ప్రెస్‌గా మార్చనున్నారు. డిసెంబర్ 4 నుంచి కాచిగూడ-యశ్వంత్‌పూర్ వందే భారత్ రైలు శుక్రవారాల్లో నడవదు. ఉదయం 5.45కు కాచిగూడ నుంచి బయలుదేరి.. రాత్రి 12 గంటలకు తిరిగి చేరుతుంది. డిసెంబర్ 5 నుంచి సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ రైలు సోమవారాల్లో రద్దు కానుంది. ప్రయాణికుల డిమాండ్ ఆధారంగా ఈ మార్పులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే ఇటీవల పలు రైళ్ల షెడ్యూల్‌లలో మార్పులు చేసింది. ప్రయాణికుల సౌకర్యం కోసం, రైల్వే బోర్డు ఆమోదంతో అమలు చేయనున్న ఈ మార్పులు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు దశలవారీగా అమలులోకి రానున్నాయి. దీనిలో ముఖ్యంగా హైదరాబాద్-బెంగళూరు వందే భారత్ ట్రైన్ (20703/20704) వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ ట్రైన్ ప్రతీ శుక్రవారాల్లో నడవదని తెలిపారు. ఇంతకుముందు ఈ రైలు బుధవారం నడవకపోయేది. ఇప్పుడు ఆ మార్పు శుక్రవారానికి మార్చారు. స్టాప్‌లు, సమయాలు, బోగీల సంఖ్యలో ఎలాంటి తేడాలు లేవు.

అయితే ఈ ట్రైన్ ఉదయం 5:45 గంటలకు కాచిగూడ స్టేషన్ నుంచి బయలుదేరి.. మహబూబ్ నగర్, కర్నూలు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం స్టేషన్ల మీదుగా ప్రయాణించి యశ్వంత్‌పూర్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2:45 గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి బయలుదేరి.. రాత్రి 12 గంటలకు కాచిగూడకు తిరిగి వస్తుంది. ఈ మార్పులు డిసెంబర్ 4 నుంచి అమలులోకి రానున్నాయి. కొత్త షెడ్యూల్‌ను ప్రయాణికులు గమనించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి రూట్‌లో డిమాండ్‌ను బట్టి షెడ్యూల్ సవరించినట్లు సమాచారం. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి.


**అక్టోబర్ 21, 2025 నుంచి..**

కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ వర్షాకాలం ముగిసిన తరువాతి టైమ్‌టేబుల్‌ను అమలు చేయనుంది. ఈ కొత్త షెడ్యూల్ 12741/42 వాస్కో-పాట్నా, 11097/98 పుణె-ఎర్నాకులం, 16595/96 బెంగళూరు-కార్వార్, 16515/16 యశవంత్‌పూర్-కార్వార్, 16585/86 ఎస్ఎమ్‌విటి బెంగళూరు-ముర్దేశ్వర్ రైళ్లకు వర్తిస్తుంది.

**డిసెంబర్ 3, 2025 నుంచి..**

ఎర్నాకులం-బెంగళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12678/12677)ను ఎక్స్‌ప్రెస్ కేటగిరీకి మార్చనున్నారు. కొత్తగా 16378 ఎర్నాకులం-బెంగళూరు ఎక్స్‌ప్రెస్, 16377 బెంగళూరు-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ పేర్లతో ఈ రైళ్లు నడుస్తాయి. దీని ద్వారా ప్రయాణికులకు చార్జీలు తగ్గే అవకాశం ఉంది. దీనికి తోడు.. డిసెంబర్ 5 నుంచి సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్ వందే భారత్ రైలు (20707/20708) కూడా కొత్త మార్పుతో అమలులోకి రానుంది. ఈ రైలు ఇకపై గురువారం కాకుండా సోమవారం నాడు రద్దు కానుంది. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిన ఈ నిర్ణయాలు ప్రయాణికుల ప్రయాణ అనుభవాన్ని మరింత సులభతరం చేయనున్నాయి. వందే భారత్ రైళ్లకు వస్తున్న ఈ మార్పులు హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులకు కీలకం గా మారాయి. టెక్నాలజీ పరంగా వేగవంతమైన సేవలతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రోజువారీ రాకపోకల్లో వేగం, సౌకర్యం, సమయపాలనను కాపాడుతూ ఈ రైలు దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్ఠాత్మక సేవగా నిలుస్తోంది.

# అటు షూటింగ్, ఇటు ఎడిటింగ్..



రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా మూవీ 'పెద్ది' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివరాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. సినిమా సగం పూర్తయిందని, వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. షూటింగ్, ఎడిటింగ్ ఒకేసారి చేస్తూ, అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడానికి చిత్ర యూనిట్ కృషి చేస్తోంది. త్వరలో మొదటి పాటను విడుదల చేయనున్నారు.

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ యాక్టర్ శివరాజ్ కుమార్ పవర్‌ఫుల్ రోల్ ప్లే చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పుడు ఓ కీలక అప్డేట్ అందించారు.

'పెద్ది' సినిమాని వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే షూటింగ్ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. సినీ కార్మికుల సమ్మె కారణంగా కొన్ని రోజులు బ్రేక్ తీసుకున్న టీమ్. మళ్లీ బిజీ అయిపోయింది. ఓవైపు చిత్రీకరణ చేస్తూనే, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఏ రోజు షూట్ చేసిన ఫుటేజీని ఆరోజే ఎడిటింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది.

"పెద్ది ఎడిటింగ్ ప్రాసెస్ జరుగుతోంది. ఒకేసారి షూటింగ్, ఎడిటింగ్ చేస్తూ చిత్ర బృందం 24 గంటలూ పనిచేస్తోంది. సినిమా నిర్మాణం సగం పూర్తయింది" అని మేకర్స్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'వర్క్ లో కీ క్రాఫ్ట్ మెన్' అంటూ ఈ సందర్భంగా ఓ ఫోటోని కూడా షేర్ చేశారు. ఇందులో డైరెక్టర్ బుచ్చిబాబుతో పాటుగా సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి కనిపిస్తున్నారు


# 'అఖండ 2' రిలీజ్ ఎప్పుడో..

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ హీరో – డైరెక్టర్ కాంబో ఇది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాలు సాధించాయి. దీంతో ప్రస్తుతం ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దసరా స్పెషల్ గా థియేటర్లలోకి వస్తుందనుకున్న ఈ సినిమా పోస్ట్ పోన్ అయింది. విడుదల వాయిదా పడటానికి కారణమేంటో బాలయ్య వెల్లడించారు. అంతేకాదు మళ్లీ రిలీజ్ ఎప్పుడో ప్రకటించారు.

'అఖండ 2' సినిమాని సెప్టెంబర్ 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మేకర్స్ అప్పుడెప్పుడో ప్రకటించారు. దసరా స్లాట్ ని బుక్ చేసుకున్న ఫస్ట్ మూవీ ఇదే. కానీ అదే తేదీకి పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాని షెడ్యూల్ చేయడంతో అఖండ సీక్వెల్ వెనక్కి తగ్గే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పిన సమయానికే వస్తుందని టీమ్ చెప్పుకుంటూ వచ్చింది. అయితే చివరకు విడుదల వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పోటీకి భయపడే పోస్ట్ పోన్ చేసుకున్నారని పవర్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. అయితే బాలయ్య మాత్రం మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కారణంగానే సినిమా వాయిదా పడినట్లు చెబుతున్నారు.



సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న బాలకృష్ణ.. ఇటీవల నిమ్మకూరుకు వెళ్లి తన తల్లిదండ్రులు ఎన్టీఆర్ – బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తన సినిమాల గురించి బాలయ్య మాట్లాడుతూ.. "అఖండ–2 రాబోతోంది. సెప్టెంబర్ 25న రావడం లేదు. డేట్ త్వరలోనే చెప్తాం. డిసెంబర్ మొదటి వారంలో వస్తుంది. ఈ సినిమా కోసం తనకిచ్చిన టైమ్ సరిపోదన్నాడు థమన్. మొదటి భాగానికే సబ్ వూఫర్స్ పేలిపోయాయి. ఇక ఈ సినిమా ఎలా ఉంటుందో ఆలోచించండి. అఖండకు రెట్టింపు కాదు, దానికి 50 ఇంతలు ఉంటుంది. మంచి ఉద్దేశ్యంతో సినిమా తీశాం" అని అన్నారు.





# టార్గెట్ అన్ని రూ.వేల కోట్లా?

తెలుగు సినిమాకి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి . 'బాహుబలి' సిరీస్‌తో పాన్ ఇండియా రేంజులో మెరిసిన ఆయన 'ఆర్ఆర్ఆర్'తో ఆస్కార్ రేంజుకి చేరుకున్నాడు. ఇప్పటివరకు కెరీర్లో ఓటమి ఎరుగని రాజమౌళి, ప్రస్తుతం మహేశ్‌బాబుతో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫారెస్ట్ అడ్వంచర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఆఫ్రికా దేశాల్లోని అడవుల్లో జరుగుతోంది. ఈ సందర్భంగా కెన్యా దేశ మంత్రి ముసాలియా ముదావాదిని రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదావది ఈ చిత్రం గురించి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. 120 కంటే ఎక్కువ దేశాల్లో విడుదల కానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా వంద కోట్ల మంది ప్రేక్షకులకు చేరువ కానుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే 'SSMB29' గురించి ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. ఈ మూవీ టార్గెట్ రూ.10వేల కోట్ల అని తెలుస్తోంది. ఇప్పటివరకు తెలుగు ప్రేక్షకులకి పాన్ ఇండియా అనే మాటే తెలుసు. ఈ చిత్రం ద్వారా రాజమౌళి పాన్ వరల్డ్‌ని పరియం చేయనున్నాడు. కెన్యా మంత్రి చెబుతున్నట్లు ఈ చిత్రం 100 కోట్ల మందికి చేరువ అయ్యిందంటే టిక్కెట్‌కి కనీసం 100 రోజులు వేసుకున్నా రూ.10వేల కోట్ల రావడం గ్యారంటీ అని చెప్పొచ్చు. ఇదే నిజమైతే 'SSMB29' హాలీవుడ్ చిత్రాలనే దాటేసేలా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ సుమారు రూ.1200 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఇప్పటివరకు ఈ స్థాయిలో తెరకెక్కుతోన్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.

రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్ చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా రూ.2500 కోట్లకు పైగా వసూలు చేసింది. అలాగే 'ఆర్ఆర్ఆర్' మూవీ రూ.1300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఈ రెండు సినిమాల బడ్జెట్ రూ.500 కోట్లలోపే ఉండటం గమనార్హం. పైగా అవన్నీ పాన్ ఇండియా భాషల్లో కేవలం కొన్ని దేశాల్లోనే రిలీజ్ అయ్యాయి. అయితే ఇప్పుడు యూనివర్శల్ కాన్సెప్ట్‌తో రూ.1200 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న 'SSMB29' చిత్రాన్ని 120 దేశాల్లో 100 కోట్ల మంది చూసేలా రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాడు.

రాజమౌళి ప్లాన్ వర్కౌట్ అయితే రూ.10వేల కోట్ల టార్గెట్ పెద్ద కష్టమేమీ కాదని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్టును గ్లోబల్‌గా ప్రమోట్ చేయడానికి హాలీవుడ్ ప్రముఖ ఏజెన్సీలతో రాజమౌళి ఒప్పందం చేసుకున్నారు. ప్రచార కార్యక్రమాల నుంచి రిలీజ్ అయ్యేంత వరకు అన్ని పనులు అంతర్జాతీయ స్థాయిలో చేపట్టనున్నారు. మొత్తానికి ఒక తెలుగు చిత్రం ద్వారా రాజమౌళి హాలీవుడ్‌కి వణుకు పుట్టించడం ఖాయమని అంటున్నారు.

# మురుగదాస్‌ని ఆకాశానికెత్తేస్తోన్న కోలీవుడ్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగ దాస్‌కి తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. ఆయన తీసిన 'గజిని' మూవీకి టాలీవుడ్ ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడ ంతో ఆ వెంటనే చిరంజీవితో 'స్టాలిన్' మూవీ తీసే ఛాన్స్ కొట్టేశారు. ఆ చిత్రం యావరేజ్‌గా నిలిచినా మెగా ఫ్యాన్స్‌కి మాత్రం తెగ నచ్చేసింది. 'గజిని' రీమే క్‌తో బాలీవుడ్‌లోనూ బ్లాక్‌బస్టర్ అందు కున్నాడు. ఆ తర్వాత సెవెన్త్ సెన్స్, తుపాకీ చిత్రాలతో మరింత స్టార్‌డమ్ వచ్చినా అక్కడి నుంచే ఆయన డౌన్‌ఫాల్ మొదలైంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ఎంతో నమ్మకంతో ఛాన్స్ ఇవ్వగా 'స్పైడ ర్'తో నిరాశ పరిచాడు. ఆ చిత్రం డిజా స్టర్ కావడంతో టాలీవుడ్, కోలీవుడ్‌లో ఆయన్ని పట్టించుకునేవారే కరువయ్యారు.

దీంతో రూటు మార్చి బాలీవుడ్‌కి వెళ్లిన ఆయన సల్మాన్‌ఖాన్, రష్మిక మందానా జంటగా



'సికిందర్' తెరకెక్కిం చాడు. ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మురుగదాస్‌పై బాలీవుడ్ తీవ్రంగా మండిపడింది. తనపై వచ్చిన ఆరోపణ లపై మురుగదాస్ ఘాటుగానే స్పందించారు. ' ఈ స్టోరీ నా హృదయా నికి చాలా దగ్గరగా ఉన్నా నేను బాగా తీయలేకపోయాను. గజినీ రీమేక్ మూవీ అయినా బాగానే ఆడింది. సికిందర్ స్ట్రయిట్ సినిమా. కానీ అక్కడ నాకు కమాండింగ్ యూనిట్ లేకుండా పోయి ంది. నేను ముందుగా అనుకున్న కథని మార్చేశారు. అందువల్లే సికిందర్ వైఫల్యానికి నేను బాధ్యత వహించను' అని చెప్పుకొచ్చారు.



# నాగ చైతన్య 16 ఏళ్ల సినీ ప్రయాణం..

లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా, కింగ్ నాగార్జున కొడుకుగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు నాగ చైతన్య. 'జోష్' అనే సినిమాతో హీరోగా పరిచయమయ్యారు. దిల్ రాజు నిర్మాణంలో వాసు వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం 2009 సెప్టెంబర్ 5వ తేదీన విడుదలైంది. అంటే ఈ సినిమా వచ్చి నేటికి పదహారేళ్లు గడిచిపోయింది. టాలీవుడ్ లో చైతూ 16 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, నిర్మాణ సంస్థలు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తున్నారు. అక్కినేని నాగచైతన్య తన 16 ఏళ్ల కెరీర్ లో 23 సినిమాల్లో నటించారు. ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ తో వచ్చినప్పటికీ, స్క్రిప్ట్ సెలక్షన్ లో వైవిధ్యం చూపిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. అభిమానులు యువసామ్రాట్ అని పిలుచుకునే స్థాయికి చేరుకున్నారు. చైతూ ప్రస్తుతం కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో NC 24 అనే వర్కింగ్ టైటిల్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇదొక పాన్ ఇండియా మూవీ. ఇప్పటికే రిలీజైన మేకింగ్ వీడియో ఆకట్టుకుంది. తాజాగా సరికొత్త పోస్టర్ ను పంచుకున్నారు. "16 సంవత్సరాల ఛార్మ్. 23 అద్భుతమైన సినిమాలు. ఈ ప్రత్యేక మైలురాయికి చేరుకున్నందుకు మా హీరో నాగ చైతన్యకి అభినందనలు. మీ జర్నీలో భాగమైనందుకు గర్వంగా ఉంది. NC 24 మ్యాజికల్ వరల్డ్ ను చూపించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. షేర్ చేసిన పోస్టర్ లో చైతన్య గుహల మధ్య స్పార్కింగ్ లైట్ పట్టుకొని నిలబడి ఉన్నారు. సెటప్ అంతా చూస్తుంటే అతను దేని కోసమో అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'వృష కర్మ' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లుగా టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# అక్కినేని హీరోతో మరోసారి మీనాక్షి

సినీ ఇండస్ట్రీలో అదిగో పులి అంటే అదిగో తోక అనే బ్యాచ్ ఎక్కువగా ఉంటారు. ఎవరైనా హీరో హీరోయిన్లు వరుస చిత్రాల్లో నటించినా, ఎక్కడైనా రెండు మూడుసార్లు కనిపించినా వాళ్లిద్దరి మధ్య ఏదో రిలేషన్ ఉందని పుకార్లు సృష్టిస్తుంటారు. బాలీవుడ్‌తో పోలిస్తే టాలీవుడ్‌లో ఇలాంటి రూమర్స్ తక్కువే అయినా కొందరు దీనికి బలవుతుంటారు. హీరో సుశాంత్ , మీనాక్షి చౌదరి మధ్య ఏదో నడుస్తోందని కొన్నాళ్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. వీళ్లిద్దరు తరుచూ కలుస్తుంటారని, త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారని కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షికి ఆ మూవీ హీరో అయిన సుశాంత్‌తో మంచి స్నేహం ఉంది. ఆ తర్వాత సుశాంత్ హీరో నుంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారిపోగా మీనాక్షి మాత్రం వరుస ఆఫర్లతో క్రేజ్ తెచ్చుకుంది. ఆమె కెరీర్లోనూ ఎన్నో ఫ్లాపులున్నా 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ అందుకుంది. అయితే ఈ చిత్రం తర్వాత కూడా ఆమె కెరీర్ స్పీడ్ అందుకోలేదు. సుశాంత్‌తో తనకున్న బంధంపై వచ్చే రూమర్లను మీనాక్షి చాలాసార్లు ఖండించింది. తామిద్దరం మంచి ఫ్రెండ్స్ మాత్రమేనని, అంతకుమించి ఏమీ లేదని చెప్పినా రూమర్స్ మాత్రం ఆగలేదు.

తాజాగా సుశాంత్‌తో ఎయిర్‌పోర్టులో కనిపించింది మీనాక్షి చౌదరి. ఇద్దరు చాలా క్లోజ్‌గా మాట్లాడుకుంటూ నడుస్తోన్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో మీనాక్షి చౌదరి తన ముఖానికి మాస్క్ వేసుకొని హ్యాండ్ బ్యాగ్‌తో కనిపించగా.. సుశాంత్ లగేజ్ ట్రాలీతో పాటు మరో బ్యాగ్ చేత్తో పట్టుకుని నడుస్తున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దీంతో వీరిద్దరి గురించి మళ్లీ పుకార్లు షికారు చేస్తున్నాయి. మరి ఇప్పుడైనా ఈ జంట తమ మధ్యనున్న రిలేషన్ గురించి మరోసారి క్లారిటీ ఇస్తారా.. లేదా మీకు తోచినట్లు ఊహించుకోండని పట్టించుకోవడం మానేస్తారా చూడాలి.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌కి మీనాక్షికి లక్కీగా మారిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ నుంచి వచ్చిన 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్' చిత్రాల్లో ఆమె నటించింది. ముఖ్యంగా లక్కీ భాస్కర్‌లో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఆమె చేతిలో నవీన్ పోలిశెట్టితో 'అనగనగా ఒక రాజు' చిత్రంలో నటిస్తోంది. ఈ మధ్య కాస్త గ్యాప్ తీసుకున్న జపాన్ వెళ్లిన ఈ బ్యూటీ అక్కడి దిగిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేసింది. తాజాగా ఎయిర్‌పోర్టులో సుశాంత్‌తో కనిపించి మరోసారి గాసిప్స్‌కి ఊతమిచ్చింది.



# 'ఓజీ'పై అదిరిపోయే అప్‌డేట్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ' ఓజీ '. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించాడు. 'రన్ రాజా రన్', 'సాహో' చిత్రాలతో మెప్పించిన సుజీత్‌ఈ మూవీలో పవన్‌ని ఎలా చూపిస్తాడోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌రోల్ పోషిస్తున్నాడు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్లకు అనూహ్యమైన రెస్పాన్స్ రాగా.. ఈ మూవీ నుంచి ప్రతి అప్‌డేట్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్ మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు కాగా గత రికార్డులన్నింటినీ చెరిపేస్తూ టిక్కెట్స్ భారీగా సేల్ అవుతున్నాయి.

రిలీజ్ దగ్గర పడుతున్న కొద్దీ 'ఓజీ'కి సంబంధించి అదిరిపోయే అప్‌డేట్లు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా వినిపిస్తోన్న న్యూస్ ప్రకారం పవన్ కళ్యాణ్ ఇందులో డ్యుయెల్ రోల్‌లో కనిపించనున్నాడట. ఇందులో ఒకటి గ్యాంగ్‌స్టర్ రోల్ కాగా.. మరొకటి ఎమోషనల్‌గా సాగే పాత్రట. పవన్ కళ్యాణ్ తన కెరీర్లో ఇప్పటివరకు ద్విపాత్రాభినయం చేయలేదు. దీంతో ఈ న్యూస్ ఇప్పుడు వైరల్ అవుతోంది. పవన్ నిజంగా డ్యుయెల్ రోల్ చేస్తే 'ఓజీ'పై మరింత హైప్ క్రియేట్ కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. అదేరోజు నందమూరి బాలకృష్ణ 'అఖండ 2' రిలీజ్ కావాల్సి ఉండగా వాయిదా పడింది. దీంతో సింగిల్‌గానే రానుండటం 'ఓజీ'కి కలిసి రానుంది. నిజానికి 'ఓజీ' మూవీ ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో షూటింగ్ ఆలస్యం కావడంతో సినిమా పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. మొత్తానికి పవన్ వీలు చూసుకుని షూటింగ్ పూర్తి చేయడంతో మేకర్స్ ఊపిరి పీల్చుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నింటికీ శరవేశంగా పూర్తిచేసి సెప్టెంబర్ 25న రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'హరిహర వీరమల్లు'తో ఫ్యాన్స్‌ని నిరాశపరిచినా పవన్ కళ్యాణ్.. 'ఓజీ'తో ఫుల్ మీల్స్ పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,